నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విశాఖపట్నం సంపుటి : 60 సంచిక : 309 • పేజీలు : 8 • గురువారం 1 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 ఆ

Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati

పూజా ఖేడ్కర్‌పై వేటు

- ఐఎఎస్‌ను రద్దు చేస్తూ యూపిపిఎస్సీ ఆదేశాలు
- ఎలాంటి పరీక్షలకు హాజరు కాకుండా నిషేధం

న్యూఢిల్లీ,జూలై 31 : మహారాష్ట్రకు చెందిన వివాదా స్పద ప్రొబేషనరీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ పై అవినీతి ఆరోపణల వ్యవహారంలో మిగతా 7లో

కేరళను ముందే హెచ్చరించాం

- కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా



న్యూఢిల్లీ, జూలై 31 : కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నాయన్న విషయంపై కేరళను ముందే హెచ్చరించామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు. ఈ ముప్పు గురించి జులై 23నే అప్రమత్తం చేశామన్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పౌరులను సకాలంలో తరలించలేదని చెప్పారు. భారీ వర్షాలు కురవగానే తొమ్మిది మిగతా 7లో

ప్రజల మద్దతు మనకే

- సోనియా గాంధీ

న్యూఢిల్లీ, జూలై 31 : త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ముందస్తు వ్యూహాలు రచిస్తోంది. కాగా, బుధవారం జరిగిన కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో చైర్పర్సన్ సోనియా గాంధీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రజలు కాంగ్రెస్‌కు అనుకూలంగా మిగతా 7లో

ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం..!

- ఐదు కొత్త పాలసీల రూపకల్పనకు ఆదేశం
- 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- పారిశ్రామిక ప్రోత్సహకాలపై సానుకూల నిర్ణయం
- మల్లవల్లి కారిడార్‌లో భూముల ధరల తగ్గింపుపై సమీక్ష
- వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో చర్చ
- ఎపికి క్యూ కడుతున్న పారిశ్రామిక వేత్తలు
- గతంలో పెట్టుబడులకు పారిశ్రామక వేత్తలు భయపడే పరిస్థితి
- రాష్ట్రం నుంచి విడిచిపోయిన కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా ప్రయత్నాలు
- పరిశ్రమల శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి,జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో దేశంలోనే ఉత్తమ పారిశ్రామక విధానాన్ని తీసుకురానున్నామని ఏపీ పరిశ్రమశాఖ మంత్రి టిజి భరత్ వెల్లడించారు. అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమీక్ష నిర్వహించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 2014-19 వరకు చంద్రబాబు హయాంలో ఏపీలో పారిశ్రామిక విధానాన్నికి ఆకర్షితులైన అనేక మంది పారిశ్రామిక వేత్తలు పరిశ్రమల స్థాపనకు ముందుకు వచ్చారని వివరించారు. వైఎస్ జగన్ ప్రభుత్వం ఐదేండ్లలో పరిశ్రమల ఏర్పాట్లకు ఫ్రెండ్లీ వాతావరణం మిగతా 7లో

మరిన్ని నిధులు ఇవ్వండి

- ప్రధాని మోదీతో డికె శివకుమార్ భేటీ
- బెంగళూరు అభివృద్ధికి సహకరించాలని వినతి
- మహాదాయి సమస్యపై జోక్యం చేసుకోండి
- రెండు రాష్ట్రాలు ఈ సమస్యను పరిష్కరించుకోండి

బెంగళూరు,జూలై 31 : కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశారు. బెంగళూరు అభివృద్ధి, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. గుజరాత్ గిఫ్ట్ సిటీ తరహాలో బెంగళూరును అభివృద్ధి చేయాలని కర్ణాటక ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని చెప్పారు. ఆ అభ్యర్ధనను సానుకూలంగా పరిగణించకపోవ డంతో టన్నెల్ ప్రాజెక్ట్, సిగ్నల్ రహిత కారిడార్, ప్రధాన రహదారులు, బెంగుళూరులో తుఫాను నీటి కాలువల అభివృద్ధి, మిగతా 7లో

హమాస్‌కు ఎదురుదెబ్బ

7లో

- సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్య
- ఇరాన్‌లో గార్డుతో సహా హనియాను కాల్చిన దుండగులు

ఎపి కేబినేట్ భేటీ వాయిదా!

పెన్షన్ల పంపిణీతో వాయిదా పడ్డట్లు సమాచారం



అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ఆగస్టు 2న ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరుగవలసిన సమావేశం వివిధ ప్రభుత్వ కార్యాక్రమాల వల్ల వాయిదా వేశారు. రేపటి నుంచి రెండు రోజుల పాటు మిగతా 7లో

ఎపిలో డిఎస్పీలు బదిలీలు

- ఎపిలో 96 మంది డిఎస్పీల బదిలీలు
- వైకాపాతో కొమ్ముకాసిన వారికి నిరాశ

అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏకంగా 96 మంది డీఎస్పీలను మిగతా 7లో

హౌసింగ్ స్కీమ్స్,ఆర్థిక,అభివృద్ధిపై ప్రణాళికలు

7లో

- నవీ ముంబైలో మంత్రి పొంగూరు నారాయణ బృందం పర్యటన
- సిడ్కో అధికారులతో సమావేశమైన మంత్రి నారాయణ,సీఆర్డీయే అధికారులు
- నవీ ముంబై నగర ప్రణాళికలు,అభివృద్ధిలో కీలక పాత్ర వహిస్తున్న సిడ్కో

స్వల్పంగా తగ్గిన ధరలు

- ధరల స్థిరీకరణపై ఎపి ప్రభుత్వం దృష్టి
- బియ్యం, కందిపప్పల ధరలు స్వల్పంగా తగ్గింపు

అమరావతి,జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పడిన ఎన్డీయే ప్రభుత్వం ధరల స్థిరీకరణపై దృష్టిసారించింది. ఈ మిగతా 7లో

తప్పుడు రాతలు తగవు

- గోబెల్స్ పత్రికలపై చర్యలు తప్పవు..
- జగన్ దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలి..
- మంత్రి కొలుసు పార్థసారథి హెచ్చరిక

అమరావతి,జూలై 31 (ఆంధ్రపత్రిక): అబద్దాలు ప్రచారం చేస్తున్న గోబెల్స్ పత్రికలపై చర్యలు తీసుకుంటామని సమాచారశాఖ మిగతా 7లో

వయనాడ్ విషాదం

- వయనాడ్ విపత్తులో 224 కు చేరిన మృతులు
- వయనాడ్‌లో కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు..
- 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదు
- అంతకంతకూ పెరుగుతున్న మృతుల సంఖ్య..

కేరళ,జూలై 31 : వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపో తున్నారు. కేరళలోని వయ నాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివంకు 224 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం మిగతా 7లో

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్

- గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం
- ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే
- ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 31 (ఆంధ్రపత్రిక): తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. మిగతా 7లో

నేడు ఎపిలో పెన్షన్ల పంపిణీ..

- పెన్షన్ల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి - మడకశిరలో పంపిణీ చేయనున్న బాబు



అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా రెండో నెల సామాజిక పెన్షన్లను ఒకటో తేదీన ఉదయమే పంపిణీ చేయనున్నారు. ఉదయం 6 గంటల నుంచి పంపిణీ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. పెంచిన పెన్షన్ మొత్తాల పంపిణీలో ప్రజాప్రతినిధులు, మంత్రులు పాల్గోనాలని ఇప్పటికే సీఎం చంద్రబాబు సూచించారు. ఈ మేరకు మిగతా 7లో

ఒరులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్

ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాధుని నాగేశ్వరరావు పంతులు

ప్రజాకవి,రవి తిలక్

అమృతం కురిపించిన, ఖడ్గం ఝుళిపించిన, కన్నీళ్లు కార్పించిన ప్రజాకవి. వయస్సు సగం తీరకముందే,నలభై ఐదవ ఏటనే అంతరించాడు.అంతంలేని కవితామృతం అందరికీ పంచాడు.తిలక్ ను ఇష్టపడని భావుకుడు ఉండడు.తిలక్ కవిత్వం దాటకుండా ముందుకు వెళ్లిన అభ్యుదయ ప్రేమికుడు ఉండడు. విశ్వనాథ,శ్రీశ్రీ,దేవుల పల్లి కృష్ణశాస్త్రి,తిలక్.. ఈ నలుగురు ఆధునిక శక కవితా సౌధానికి నాలుగు స్థంభాలు. నాల్గు కవితా పయోనిధులు.కృష్ణశాస్త్రి, శ్రీశ్రీ, విశ్వ నాథ కలిస్తే తిలక్ అవుతాడు. వీరందరి కవిత్వ, కథన శిల్పాలు,అక్షర గవాక్షాలు తిలక్‌లో ఉన్నాయి.వీరందరినీ నింపుకుంటూనే,తన మార్గంలో, తన మానాన తాను బతికాడు. శ్రీశ్రీ ని అనుకరించ వచ్చు.కృష్ణశాస్త్రిని అనుసరించవచ్చు. తిలక్‌ను అనుసరించడం, అనుకరించడం, అధిగమించడం అసాధ్యం. తిలక్‌ను శ్రీశ్రీ,కృష్ణశాస్త్రి కొంతకాలం వెంటాడారు. ప్రేమతో,కవితాపరిమళంతో,కరుణతో వీరందరినీ తిలక్ చాలాకాలం వెంటాడాడు. భావకవుల్లో అభ్యుదయకవి, అభ్యుదయ కవుల్లో భావకవి తిలక్.ఇతనిలో కవి,కథకుడు ఇద్దరూ దాగి ఉన్నారు,ఊగి ఉన్నారు.'అమృతం కురిసిన రాత్రి' ఒక జలపాతం. 'నల్లజర్ల రోడ్డు' కథాలోకంలో ఒక ఆరని దీపం.తిలక్ అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయా పారావతాలు, ప్రజాశక్తుల వహించే విజయ ఐరావతాలు,వెన్నెల్లో ఆడుకునే అందమైన ఆడపిల్లలు. కరుణ, విప్లవం,రసికత మూడు కలగలిసిన అభ్యుదయ భావుకుడు.రోడ్డు మీద తారసిల్లే బిచ్చగాళ్ళు, దగాపడ్డ తమ్ముళ్లు,పడుపుగత్తెలు, ఆనాధలు, అభాగ్యులు, చీకటి లోకపు చక్రవర్తులు తిలక్ కవిత్వంలో విలపిస్తారు,వీరిలో ఒక్కొక్కరు గొంతెత్తి అరుస్తారు, కన్నీళ్లతో పిలుస్తారు,కోరలు చాచి హుంకరిస్తారు, కోక చాచి కవ్విస్తారు. తిలక్ కవితాభూమిలో, గాజుకెరటాల వెన్నెల సముద్రాలు,జాజిపువ్వుల అత్తరు దీపాలు, మంత్రలోకపు మణిస్థంభాలు,సుందర చిత్ర విచిత్రాలు ఉంటాయి.కవిత్వం ఒక ఆల్కెమీ, దాని రహస్యం తిలక్ కే తెలుసు. 'అమృతం కురిసిన రాత్రి' కవితా సంకలనం జగత్ ప్రసిద్ధం. ఈ కవితాసతిని ఎందరో ప్రేమించారు. తిలక్ మరణించిన తర్వాత కుందుర్తి ఆంజనేయులు పీఠికతో, 1968లో ఈ సంకలనం ముద్రణ పొందింది.1971లో ఉత్తమ కవితా సంపుటిగా కేంద్ర సాహిత్య అకాడెమి అవార్డును గెలుచుకుంది.అంతటి అమృతతుల్య కవిత్వాన్ని అందించిన తిలక్ ఆ పురస్కారాన్ని అందుకోకుండానే అస్తమిం చాడు. వయస్సు సగం తీరకముందే అంతరించిన ప్రజాకవి- నభస్సు సగం చేరక ముందే అస్తమించిన ప్రభారవి అంటూ శ్రీశ్రీ గుండెలు బాదుకున్నాడు.తను రాసిన ఒక కవితా శీర్షిక 'ప్రభాతము-సంధ్య'కు తగ్గట్టుగా,తక్కువ సమయంలోనే ప్రభవించాడు. టక్కున సంధ్యలో కలిసి పోయాడు.'అమృతం కురిసిన రాత్రి' కవితా పంక్తులు అలవోకగా అప్పజెప్పే తిలక్ ప్రియులు కొన్ని వేలమంది ఈ తెలుగునేలపై ఇప్పటికీ ఉన్నారు.అగ్ని రగిలినా, అమృతం కురిసినా,అందం, ఆనందం కవిత్వ పరమావధి అంటాడు.గాంధీగారి దేశంలో...గజానికొక గాంధారీ పుత్రుడు ఉన్నాడని ఆనాడే అన్నాడు. పవిత్రుల నుండి, పతివ్రతల నుండి,లక్షలాది దేవుళ్ళ పూజారుల నుండి నా దేశాన్ని రక్షించమని తిలక్ వాపోతాడు. నీతిమాటలు,సోది కబుర్లు చెప్పే నకిలీల నుంచి ప్రజలను రక్షించమని ఆ కవిజీవుని వేదన.తిలక్ కవితా శిల్పం అసాధారణమైంది.నేను చూశాను నిజంగా మూర్తీభవించిన దైన్యాన్ని..., అని, తేలికైన పదాలతో మెల్లగా మొదలు పెట్టి,కల్లోల నిరధుల్ని,గచ్ఛత్ శవాకార వికారుల్ని...అంటూ శబ్దాల మోత మోగిస్తాడు. కాలానికి ఒక రూపం లేదు, దానికొక పాపం కూడా లేదు అంటాడు. 'గోరువంకలు' అనే పద్య సంకలనం కూడా విలక్షణమైంది. పద్యంలో ఉండే ప్రాసను పాటించకుండా, అక్షరాల సంఖ్యకు సంబంధం లేకుండా,భావం ప్రధానంగా,అది ఎక్కడ ముగిస్తే, అక్కడ ఆపేస్తాడు.ఇది తిలక్ పద్యశిల్పం.దీన్ని పద్యమని అనాలా,లేదా అన్నది పండితులే తేల్చాలి.తిలక్ అక్షరాలు చాలాచోట్ల ఆడుకున్నాయి.చాలామందిని ఆదుకున్నాయి. కవిత లు, కథానికలు, నాటకాలు, నాటికలు ఇలా అనేక ప్రక్రియల్లో తిలక్ సారస్వత విన్యాసం చేశాడు. 'అమృతం కురిసిన రాత్రి' అఖండమైన కీర్తిని ఆర్జించి పెట్టింది. 'నల్లజర్ల రోడ్డు' కథ గొప్ప కథగా కితాబులు పొందింది.శ్రీ శ్రీ, కృష్ణశాస్త్రి కంటే వయస్సులో తిలక్ చాలా చిన్నవాడు.ఎవరో పైనుండి పిలిచినట్లు,చిన్ననాడే అర్జెంట్‌గా పైకి వెళ్ళిపోయాడు. పెద్దవాడిగా పెద్దపేరును తెచ్చుకున్నాడు. పిన్నలపెద్దల హృదయ నభోంతరాళంలో ప్రతిభారవిగా వెలుగుతూనే ఉంటాడు,ప్రజాకవిగా మిగిలే ఉంటాడు.

ప్రకృతి విధ్వంసానికి సాక్షి కేరళ

ప్రకృతి విధ్వంసానికి పరాకాష్టగా కేరళ విలయాన్ని చూడాలి. అక్కడి కొండలు, గుట్టలను, భారీ వృక్షాలను నరుతూ పోతున్నారు.పెరుగుతున్న జనాభా కారణంగా కేరళ కూడా ఇలాంటి విధ్వంసానికి సాక్షిగా నిలిచింది. అందుకే అదే విషాదం.. దేవభూమిగా పేరున్న అందాల కేరళలో విధ్వంసం జరిగింది. విలయం సృష్టించింది. ఇప్పటికే 13 మందికి పైగా మృత్యువాత పడ్డారు. ఓ గ్రామం నేలమట్టం అయ్యింది. నిజంగా ఇదో హెచ్చరికగా చూడాలి. దేశం యావత్తూ దీనినుంచి గుణపాఠ చేర్చుకోవాలి. ఇలాంటి విధ్వంసాలకు కారణాలు తెలుసుకోవాలి. ప్రకృతిని దెబ్బతీస్తే దాని దెబ్బ ఎలా ఉంటుందో గమనించాలి. ఏటా వచ్చే రుతుపవనాలు కేవలం వర్షాలను మాత్రమే కురిపించి ఆగిపోవడం లేదు. విధ్వంసాన్ని సృష్టిస్తున్నాయి. 2015 నుంచి 2022 మధ్య కాలంలో దేశ వ్యాప్తంగా కొండచరియలు విరిగిపడ్డ ఘటనలు 3 వేల 782 జరిగితే అందులో కేరళలోనే అత్యధికంగా జరిగాయన్నది పార్లమెంట్ సాక్షిగా 2022లో కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ వెల్లడించిన వాస్తవం. తాజాగా మరోసారి వయనాడ్‌లో జిల్లాలో వర్షాలు, వరదలు సృష్టించిన బీభత్సం తో కేరళ తీవ్రంగా తల్లడిల్లిపోతోంది. అందాల టీ తోటలకు, పచ్చని ప్రకృతికి పేరున్న వయనాడ్ ఇప్పుడు వరదల ధాటికి భయానకంగా మారింది. ముఖ్యంగా వయనాడ్ జిల్లాలోని మెప్పాడి, చురామల, మందక్కాయి, అట్టమల, నులుప్పుజ పరిసర ప్రాంతాల్లో విరిగిపడ్డ కొండచరియలు వందలాది కుటుంబా లలో విషాదం నింపాయి. మృతుల సంఖ్య పెరుగుతూనే వస్తోంది. భారీ వర్షాలు కూడా కురుస్తూ ఉండటం స్థానిక నదులు ఉప్పొంగుతున్నాయి. నీటిలో కొట్టుకొస్తున్న మృత దేహాల్లో తమ వారున్నారేమో అన్న భయం, ఆందోళన స్థానికుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ఏటా జరుగుతున్న ఈ విధ్వంసానికి ఇప్పటికే కొన్ని కళ్లు అలవాటుప డిపోయినా? తమ కళ్ల ముందే తమ రక్తసంబంధీకులు, స్నేహితులు అన్యాయంగా ప్రాణాలు కోల్పోతుంటే వారి దుఃఖాన్ని ఆపడం ఎవ్వరి తరం కావడం లేదు. నిజానికి ఈ పరిస్థితి కేరళకు కొత్తేం కాదు. జులై, ఆగస్టు నెలలు వస్తే చాలు కేరళలో భారీ వర్షాలు, వరదలు, కొండ చరియలు విరిగి పడటం కొన్నేళ్లుగా సర్వ సాధారణంగా మారుతూ వస్తోంది. కేరళకు పశ్చిమాన విస్తారమైన సముద్రతీరం ఉంటే? తూర్పున పర్వత ప్రాంతాలు ఎక్కువగా ఉంటాయి. దీంతో ప్రతి జులై నెలాఖరు, ఆగస్టు నెలల్లో విస్తారమైన వర్షాలు కురుస్తాయి. ఫలితంగా కొండల్లో ఉన్న సెలయేళ్లు, నదులు ఉధృతంగా ప్రవహిస్తూ కొన్ని సార్లు ఈ ప్రమాదాలకు కారణం అవుతున్నాయి.

ఉల్లి చరిత్ర-ఆరోగ్య పాత్ర

ప్రజలకు రుచికరమైన ఆహారం అందించాలంటే 'ఉల్లి' అవసరమని చాలమంది అభిప్రాయపడుతుంటారు. దేశంలో 98 శాతం ప్రజలు ఉల్లిని వాడటం జరుగుతుంది. ఉల్లి ధర పెరిగినప్పుడు ప్రజలు ఆందోళన చెందుతుంటారు. ధరలు పతనమైనప్పుడు పండించే రైతులు భారీగా నష్టపోతుంటారు. ఏది జరిగినా ఉల్లి ప్రజల నోళ్ళలో నానుతుంటుంది. అలాంటి ఉల్లి వెనుక పలు చారిత్రక అంశాలున్నాయి. వైద్య, ఆరోగ్య పరిరక్షణలతో దీనికి సంబంధాలున్నాయి. ప్రాధాన్యతలు సంతరించుకున్నాయి. అందుకే ధర పెరిగినా, తగ్గినా ఉల్లి వాడకాన్ని ప్రజలు తగ్గించలేకపోతున్నారు.

చారిత్రక అంశాలు:

1. ఉల్లిపాయ అసియా ఖండంలో పుట్టిందని ప్రతీతి. 140 దేశాల్లో అది సాగవుతుంది.
2. లాటిన్‌లో 'అనియన్'(ఉల్లిపాయ)అంటే'ముత్యం' అని అర్థం.
3. ఈజిప్షియన్‌లు ఉల్లి అమరత్వానికి ప్రతీక అని భావించేవారు. దైవంతో సమానంగా చూస్తారు.ఉల్లిలోని వలయం పొరలు శాశ్వతత్వానికి నిదర్శనాలని వారి నామ్మకం. పిరమిడ్‌లలో వాటి గోడలపైన ఉల్లిపాయల బొమ్మలు చిత్రించబడి వుంటాయి. వారి దేవతల బొమ్మలను, విగ్రహాలను పరిశీలిస్తే ఉల్లిపాయలు వాటి చేతుల్లో కనిపిస్తాయి. ఈజిప్టు రాజు (ఫారోలు) చనిపోతే వారి శవాలతో పాటు ఉల్లిపాయలు కూడా లోపల పెట్టి పిరమిడ్‌లు కట్టేవాళ్ళు. ఈజిప్టు మమ్మీలను పరిశీలించినపుడు కళ్ళు, ఛాతీ, పాదాల్లో ఉల్లిపాయ ఆకారాలు దర్శనమిస్తాయి.
4. మధ్యయుగంలో ఉల్లి డబ్బుగా చెలామణి అయ్యేది. ఇంటి అద్దెకు కూడా ఉల్లిపాయను ఇచ్చేవారట. (ఇటీవల ఒక ముఖ్యమంత్రి భార్య ఉల్లిపాయలు కొనటానికి ఋణం మంజూరు చెయ్యాలని బ్యాంకు అధికారులకు దరఖాస్తు చేసి వార్తల కెక్కింది)
5. కొలంబస్ అమెరికాను కనుగొనే వరకు అమెరికన్లకు ఉల్లి గురించి తెలియదట. కొలంబస్ తనతో పాటు ఉల్లిని తీసుకువెళ్లి అమెరికాకు పరిచయం చేశాడట.
6. రోమన్‌లు, గ్రీకులు విందులకు ఉల్లిని ఉపయోగిం ఆహుతులను సంతృప్తి పరచేవారట. మన పిల్లలు చాక్లెట్స్ నమిలినట్లు వాళ్ళు ఉల్లిపాయలు నములుతుండే వారట. ఉల్లిని ఒంటికి రుద్దుకోవటమే కాక, ఉల్లి రసాన్ని కూడా త్రాగేవారట.
7. అలెగ్జాండర్ చక్రవర్తి తన సైన్యం నిత్య చైతన్యంగా వుండేందుకుఉల్లిపాయలను విధిగా తినాలని ఆదేశాలిచ్చాడట.
8. క్రీస్తుకు పూర్వం ఐదు వేల సంవత్సరంలో లోహయుగం నాటి నివాస నమూనాల్లో కూడా ఉల్లిపాయను వాడిన నమూనాలుండటాన్ని బట్టి, దానికి ఎంత చరిత్ర వుందో అంచనా వేయవచ్చు.
9. అమెరికాలో 'ది ఆనియన్' పేరుతో ఒక వ్యంగ్య వార్తా సంస్థ వుంది. ఉల్లి వలె ప్రాధాన్యత సంపాయించుకోవటం, ప్రాధాన్యతను నిలబెట్టుకోవటం ఆ సంస్థ లక్ష్యం కావచ్చు. స్థానిక, జాతీయ, అంతర్జాతీయ విషయాలపై అది వ్యంగ్య వ్యాఖ్యలు సంధిస్తుంది.
10. ప్రముఖ రావ్ బృందం 'ది బీటిల్స్' కూడా 'గ్లాస్ ఆనియన్' పేరుతో ఒకపాట పాడింది.

వైద్య, ఆరోగ్య విషయాల్లో కూడా ఉల్లి ప్రాధాన్యత కొంచెం తెలుసుకుందాం. సాధారణ పరిమాణం గల ఒక ఉల్లిపాయ తింటే 45 క్యాలరీల శక్తి సమకూరుతుందని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. వంద గ్రాముల ఉల్లిపాయల్లో 4.34 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 1.7 గ్రాముల ఫైబర్, 1.1 గ్రాముల ప్రొటీన్లు, 7.4 మిల్లీ గ్రాముల విటమిన్ సి, 29 మిల్లీ గ్రాముల ఫాస్పరస్, 146 మిల్లీ గ్రాముల పొటాషియం, 23 మిల్లీ గ్రాముల కాల్షియం లాంటి పోషకాలుంటాయి. మనిషి ఆరోగ్యం సక్రమంగా, సజావుగా నిలవాలంటే తగు మాత్రం నీరు కూడా అవసరమేనని ప్రతి వైద్యుడు చెపుతూనే వుంటాడు. మనిషి తీసుకున్న ఆహారం ఏదైనా అది త్వరగా జీర్ణమై తగు శక్తిని సమకూర్చాలంటే తగు మాత్రం నీరు అవసరం. అలాంటి నీరు కూడా ఉల్లిలో పుష్కలంగా వుంది. ఉల్లిలో 89 శాతం నీరు వుంటుందని ఒక అంచనా కూడా. వేసవి తాపాన్ని తగ్గిస్తుంది. దగ్గు, జలుబు లాంటి సాధారణ రుగ్మతలను అదుపు చేస్తుంది. ఆస్తమా, శ్వాసకోశ సమస్యలకు మంచి ఔషధంగా ఉపకరిస్తుంది. ఆకలిని సైతం పెంచే 'అపెటైజర్'గా, 'అథెరో స్కెరోసిస్'ను నివారించటానికి ఉల్లి ఉపయోగపడుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం నిర్ధారించింది. ఉల్లి నుంచి తీసిన పదార్థాలను పలు అనారోగ్యాలకు మందులుగా తయారు చేయవచ్చని ఆ సంస్థ సూచిస్తుంది. పెద్దపేగులో అల్సర్లు, గ్యాస్ట్రియిటిస్ లాంటి సమస్యల తెచ్చిపెట్టే హానికర బాక్టీరియా పెరుగుదలను, కణుతులను ఉల్లి తగ్గిస్తుంది. జీర్ణశక్తిని పెంచే గుణం ఉల్లిలో అపారంగా వుంది. ఉల్లిరసం తాగితే మూత్రపిండాలలోని రాళ్ళు కూడా కరిగిపోతాయి. ఉల్లిరసం, ఏలకుల పొడిని నీటిలో కలిపి సేవిస్తే అల్బుమిన్ తగ్గుతుంది. శరీరం తిమ్మిరిగా వున్న చోట ఉల్లిపాయ రుద్దితే ఉపశమనం కలుగుతుంది. ఉల్లిపాయ ముక్కలు, మెంతుల పొడి కలిపిన నీటిలో వెన్న కలిపిన మిశ్రమం సేవిస్తే నీళ్ళ, జిగట విరేచనాలు తగ్గుతాయి. ఉల్లిలో మిరియాలు వేసి నూరిన మిశ్రమాన్ని కలరా, అతిసారా వ్యాధులు సోకిన వారికి ఇస్తే మంచి ఫలితం కనిపిస్తుంది. ఉల్లిలో వుండే యాంటీబయోటిక్స్ ఇన్‌ఫెక్షన్‌తో పోరాడతాయి. 'ఆస్థియో పొరాసిస్'ను అదుపు చేసే శక్తి కూడా ఉల్లికి వుంది.

ఆత్మ విశ్వాసం దివ్య ఔషధం

మనిషికి మాట ప్రకృతి ఇచ్చిన వరం మానవ ఔన్నాత్యానికి అన్ని వనరులు పుష్కలంగా ఉన్న అనుకున్నది సాధించ లేక మనిషి సతమత మవుతున్నాడు తనపై తనకు నమ్మకం లేక నేను చేయగలనన్న ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది ప్రతిభ వుండి ఆత్మవిశ్వాసం అంతరిస్తే ఏ రంగంలో మనిషి రాణించలేడు ఆత్మవిశ్వాసం అనేది మనిషికి దివ్య ఔషధంగా పనిచేస్తుంది దృఢమైన సంకల్పం ఉంటే దేన్నైనా సాధించగలం జాతి వివక్షకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాటం చేసిన నెల్సన్ మాండెలేను స్ఫూర్తిని తీసుకోవాలి ఏపనైనా సాధించే వరకు అది అసాధ్యం అనిపిస్తుంది సాధన చేయుమురా నరుడా సాధ్యం కానిది లేదురా అలవాటైతె విషమే ఐనా హాయిగా తాగుట సాధ్యంరా సుఖ దుఃఖాలకు నిలియం దేహం కాల సర్పమును మెడలో దాల్చి పూలమాలగా తలచ వచ్చురా ఏకాగ్రతతో ధ్యానం చేసి లోకేశ్వరున్నే చేరవచ్చురా అన్న సినీ కవి వాఖ్య మనకు స్ఫూర్తి కావాలి మన మీధ మనకు అవగాహన విశ్వాసం ఉండాలి ఓటమి విజయానికి మెట్టు అన్న శ్రీకృష్ణుని సందేశం మనకు బాట కావాలి ఓటమికి కుంగకుండ నీలో నీవు ప్రశ్నించుకో తప్పులను సరిచేసుకో విజయుడిగా నిలిచిపో నేటి యువత అపజయాన్ని తట్టుకోలేక ప్రాణాలు వదులుతున్నారు కన్నవారికి శోకాలు మిగులుస్తున్నారు మానవ జన్మ అపురూపం ఏదైనా సాధించేందుకే దైవం ఈశరీరాన్ని ఇచ్చాడు పాండవులు ఆత్మవిశ్వాసంతో అరణ్య అజ్ఞాత వాసాలను పూర్తి చేసి విజయం సాధించారు మనసులో తప్పుడు ఆలోచనలు ఉండకూడదు గొప్ప పనులు చేసిన వారిని ఆదర్శంగా తీసుకో మహాశయుల విజయ గాథలు మనకు స్ఫూర్తి కావాలి ఎప్పటికీ ముందు వరుసలో కూర్చో వేదిక పైకి ఎక్కి చక్కగా మాట్లాడు పని మీద ధ్యాస ఆత్మవిశ్వాసానికి

ఆలంభణ ఆత్మవిశ్వాసం విజయానికి సోపానం ఆత్మవిశ్వాసం అనేది మహాద్భుతమైన గుణం సందేహాలు వద్దు సంకల్పం ముద్దు విజయాలే నీహద్దు ఆత్మనిర్భరమే హద్దుగా ఆశయాల సాధనకు తనమీద తనకు నమ్మకం ఉండాలి శక్తి సామర్థ్యం శోధనా సాధనలే ఆత్మ విశ్వాసానికి ఆయువుపట్టు పట్టుదల విశ్వసనీయత అంకితభావం విజయాల సాధనకు బాట కావాలి ఆశ ఆశయాల సాధనకై చేసే కృషి సంకల్ప శక్తి సామర్థ్యాలే నీ కార్యాచరణ ప్రణాళిక కావాలి అపజయాలు అనుభవాలే భవిష్యత్ విజయాలకు పునాది కావాలి ఆత్మ విశ్వాసమే ఆయుధంగా అభివృద్ధి పథంలో పయనించాలి మనిషి జీవితం పోరాటాల మయం ఏది తనంత తానై థరి చేరదు శోధించాలి సాధించాలి.

సహనం సంఘీభావం సేవాభావం సమన్వయం సౌభ్రాతృత్వం సమానత్వం సమైక్యత సామాజిక సమరసత ప్రగతిశీలత జీవిత లక్ష్యం కావాలి శాంతి మమత మానవీయత జీవన శైలి కావాలి పోలికలు వద్దు ప్రేరణయే హద్దు పరుల హితమే నీఅభిమతమైతె అవహేళనలు ఆందోళనలు అంతమై మనోప్రశాంతత సంపదౌతది త్యాగం తెగింపు కర్తవ్య నిష్ఠతో జీవితాన్ని పూల బాటగ మార్చుకో నిరాశ నిస్పృహలు విడనాడు ఆశయాల సాధనే నీ జీవిత లక్ష్యం కావాలి

లతామంగేష్కర్ ఆఖరి మాటలు

లోకంలో మరణాన్ని మించిన సత్యం మరేది లేదు. అత్యంత విలువైన బ్రాండెడ్ కార్లు నా ఇంటి గేరేజ్‌లో ఉన్నాయి. నేను చక్రాల కుర్చీలో తిరుగుతున్నాను. విలువైన వస్త్రాలు, విలువైన అలంకార సాధనాలు, విలువైన రకరకాల పాద రక్షలు అమూల్యమైన వస్తువులన్నీ నా ఇంట్లో పడి వున్నాయి. కాని ఆస్పత్రిలో వారు ఇచ్చిన చిన్న గౌన్ వేసుకుని వున్నాను. నా బ్యాంకు అక్కౌంట్‌లో డబ్బు చాలానే వుంది. కాని నాకు ఏదీ ఉపయోగం లేదు ఇప్పుడు.నా ఇల్లు ఒక రాజభవనంలా వుంది. కాని నేను ఆస్పత్రిలో ఒక చిన్న బెడ్ మీద వున్నాను. ప్రపంచంలో వున్న ఫైవ్ స్టార్ హొటల్స్ అన్నింటికి ప్రయాణం చేసే దాన్ని. ఆస్పత్రి లో ఆ టెస్టుకి ఈ టెస్టుకీ లేబ్‌లకు మారి మారీ వెళుతున్నాను. ఆనాడు నిత్యం శిరోజా లంకరణలవారు

వచ్చి శిరోజాలు అలంకరించేవారు. ఈనాడు నాకు శిరసు పై శిరోజాలే లేవు.ప్రసిద్ధి చెందిన హొటల్స్ లోని ఆహారం తింటూ వుండేదానిని. కాని ఈనాడు పగలు రెండు మాత్రలు, రాత్రి ఒక చిటికెడు ఉప్పు.. ప్రత్యేక జెట్ విమానాల్లో ప్రపంచం అంతా తిరిగేదాన్ని. కాని నేడు ఆస్పత్రి వరండా దాకా వెళ్ళడానికి ఇద్దరు అటెండర్‌లు సాయం చేస్తున్నారు. ఏ సంపదా, వసతులు ఏవీ నాకు సహాయ పడలేదు. ఏ విధమైన ఓదార్పునివ్వ లేదు కాని కొంత మంది ఆత్మీయుల ఆత్మీయత, ఆప్యాయత, వారి ప్రార్ధనలు నాకు జీవం పోస్తున్నాయి.ఇంతేనండి ఈ జీవితం ఎవరికీ సహాయం చేయలేని ధనం, పదవి వున్న వారికే విలువ ఇవ్వకండి. మంచి మనసు వున్న వారికి విలువనిచ్చి,స్నేహం, ఆప్యాయత, ప్రేమను చూపించండి..!

జపం ఎలా చేయాలి

మన ఇష్టదైవం యొక్క నామాన్ని కానీ., మంత్రాన్ని కానీ., ఒక క్రమపద్ధతిలో భక్తిగా జపించే విధానాన్నే జపం అంటారు. రోజుకు ఇన్నిసార్లు జపం చెయ్యాలనే సంఖ్యానియమం కూడా ఉంటుంది. ఒకవేళ అనుకోని ఇబ్బందులవల్ల ఆ రోజు జప సంఖ్య పూర్తి చేయలేని పక్షంలో., మరునాడు ఈరోజు మిగిలిన జపసంఖ్యను చేర్చి చేయవలసి ఉంటుంది. జపాన్ని ఏదో మొక్కుబడిగా చెయ్యకూడదు. సంఖ్య పూర్తిచెయ్యడమే ప్రధాన లక్ష్యంగా జపం చెయ్యకూడదు. భక్తి చాలా ప్రధానం. జపం చెయ్యడానికి ఒక పద్ధతి ఉంది.

వాచికశ్చ ఉపాంశుశ్చ మానసస్త్రివిధః స్మృతః
త్రయాణాం జపయ్ఞనాం శ్రేయాన్ స్యాదుత్తరోత్తరమ్

జపం.. వాచికము, ఉపాంశువు, మానసికము అని మూడు విధాలుగా ఉంటుంది.

వాచికము: బయటకు వినిపించే విధంగా జపం చేసే పద్ధతిని 'వాచికము' అంటారు.

ఉపాంశువు: బయటకు వినిపించకుండా, కేవలం పెదవులు కదుపుతూ నాలుకతో జపం చేసే విధానాన్ని 'ఉపాంశువు' అంటారు.

మానసికము: నాలుక, పెదవులు కదలకుండా మౌనంగా మనస్సు లోలోపలే జపం చేసే విధానాన్ని 'మానసికము' అంటారు.

ఈ మూడింటిలో వాచికము కంటే ఉపాంశువు., ఉపాంశువు కంటే మానసికము మరింత శ్రేష్ఠము అని శాస్త్ర ప్రమాణము.

హస్తౌ నాభిసమౌ కృత్వా ప్రాతస్సంధ్యా జపం చరేత్
హృత్సమౌ తు కరౌ మధ్యే సాయం ముఖ సమౌ కరౌప్రాతః కాలమునందు చేతులు నాభి వద్దకు చేర్చి., మధ్యాహ్నమునందు చేతులు హృదయము వద్దకు చేర్చి., సాయంకాలమునందు చేతులను ముఖమునకు సమాంతరముగా ఉంచి జపం చేయవలెను. చందనపూసలతో, అక్షతలతో, పూవులతో, ధాన్యముతో, మట్టిపూసలతో జప సంఖ్యను లెక్కించ కూడదు. లక్క, దర్భ, సిందూర పూసలతో కానీ., ఎండిన ఆవుపేడ పూసలతో కానీ రుద్రాక్ష, తులసి, స్ఫటిక పూసలతో కానీ చేసిన జపమాలలతో జప సంఖ్యను లెక్కించుట శ్రేష్ఠము.

జపమాల: పమాలలో 108 పూసలు ఉంటాయి. మాల రెండు కొసలు కలిపే పూసను 'సుమేరుపూస' అంటారు. జపము చేయునప్పుడు జపమాల కనిపించకుండా వస్త్రాన్ని కప్పి చేయాలి. కానీ, ఆ వస్త్రం తడిగా ఉండకూడదు. జపమాలను అనామిక వ్రేలు (ఉంగర పు వ్రేలు) పైనుంచి బొటనవ్రేలుతో పూసలను లెక్కించవలెను. చూపుడువ్రేలును ఉనయోగించ రాదు. సుమేరుపూసను దాటి ముందుకు పోరాదు. సుమేరుపూస దాకా వచ్చిన తర్వాత మాలను వెనుకకు త్రిప్పి జపము చేయవలెను. ఒకవేళ జపమాల చేతినుంచి జారి క్రిందపడినచో, ఆ జపసంఖ్య లెక్క లోనికి రాదు. మరల జపమాల మెదటి నుంచి జప ము చెయ్యాలి.

జపమాల కాలికి తగిలిన ఎడల, దాని ని నీటితో కడిగి రెట్టింపు సంఖ్యలో జపం చెయ్యాలి. జప ము చేయునప్పుడు మాట్లాడుట కానీ, కదులుట కానీ చేయరాదు. ఒకవేళ తప్పనిసరిగా మాట్లాడవ లసిన పరిస్థితి వచ్చిన ప్పుడు, క్షమాభావనతో భగవంతుని స్మరించి తిరిగి జపం ప్రారంభించాలి. గృహమునందు జపము చేసిన దానికన్న గోశాలయందు వందరెట్లు, వనములందు లేదా తీర్థస్థానము లందు వేయిరెట్లు, పర్వతములమీద పదివేలరెట్లు, నదీతీరము లందు లక్షరెట్లు, దేవాలయములందు కోటిరెట్లు, శివలింగము దగ్గర అనంతమైన పుణ్యఫలము లభించునని శాస్త్ర ప్రమాణము.

ఎమ్మెల్యే బత్తుల ప్రజా దర్బార్‌కు

పోటెత్తిన జనం

కోరుకొండ, జూలై 31 (ఆంధ్రపత్రిక):రాజనగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం కోరుకొండ మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు జనవాణి ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి కోరుకొండ మండలంలోని వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై సమస్యలపై ఎమ్మెల్యే బలరామకృష్ణకు వినతి పత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనవాణి ద్వారా ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల ప్రజలకు చేరువులో ఉండి ప్రజా సమస్యలు సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తామని తెలియజేశారు. వచ్చినటువంటి అర్జీలను పరిశీలించి సాధ్యమైనంత మేరకు సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని, పరిష్కారం కాని వాటిని ఉన్నతాధికారులు దృష్టి తీసుకెళ్లి వాటిని పరిష్కరిస్తామని తెలియజేశారు. వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులకు అందించి ఆయా సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. ఈ ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం తన వ్యక్తిగత సిబ్బంది కూడా సహాయం తీసుకుంటున్నానని తెలియజేశారు. ఆధార్ సమస్యలు,

పింఛన్, రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు, సాగునీరు పొలాల ముంపు సమస్య, గ్రామాల్లో కుక్కల బెడద తదితర పలు సమస్యలపై సమస్యలు తనకు అర్జీలు రూపంలో నందినట్లు వివరించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని అర్హులైన పేదలందరికీ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ఆవ భూముల్లో ఇల్లు నిర్మించడానికి సాధ్యం కాదని, ఆ భూముల్లో ఇల్లు నిర్మించబోమని స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ప్రభుత్వం కొత్తగా కట్టుకోబోయే ఇల్లు

ప్రజా సమస్యల పరిష్కారానికే ఈ కార్యక్రమం
ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ వెల్లడి

లబ్ధిదారులు కోసం గృహ నిర్మాణం వ్యయం పెంచాలని, గ్రామాల్లో మూడు సెంట్లు, సిటీలో రెండు సెంట్లు భూమిలో ఇల్లు నిర్మించుకునే విధంగా చర్యలు తీసుకోబోతున్నట్లు తెలియజేశారు. రైతుల పంట నష్టం ఎన్డీఏ ప్రభుత్వం ఇంకా అందజేస్తుందని హామీ ఇచ్చారు. అసెంబ్లీలో ఈ సమస్యపై తాను మాట్లాడిన సందర్భంలో ముఖ్య మంత్రి చంద్రబాబు ఉమ్మడి తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలో మంత్రుల బృందాన్ని పరిశీలన పంపించారని తెలియజేశారు. అందులో భాగంగా రాజనగరం నియోజవర్గంలో 9 వేల ఎకరాలు ముంపు జరిగినట్టు ప్రాథమిక అంచనాలో అధికారులు తెలియజేయగా, అధికారులు మరోసారి పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరగా 15 ఎకరాల వరకు రైతులకు నష్టం జరిగిందని తెలుస్తుందని వివరించారు. రైతులందరికీ న్యాయం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హేమసుందరరావు, జనసేన పార్టీ నాయకులు ముక్క రాంబాబు, అడపా శ్రీనివాస్, మేడిశెట్టి శివరాం, సర్పంచ్ జాజుల రాము, తెలుగుదేశంనాయకులు తెలగంశెట్టి శ్రీను, రొంగల శ్రీనివాస్, కోర్పు నరేంద్ర, జనసేన నాయకులు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుంచి జిల్లాలో ఉన్న విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు

ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి

విశాఖపట్నం, జులై 31 (ఆంధ్రపత్రిక): జాతీయ అంధత్వ నివారణా కార్యక్రమంలో భాగంగా, ఆగస్టు నెల 1 నుంచి 3 నెలల పాటు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నామని, ప్రభుత్వ ప్రాంతీయ నేత్ర వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వి.మీనాక్షి తెలిపారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ చైర్మన్, జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు జిల్లా వైస్ చైర్మన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి పర్యవేక్షణ లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకి కంటి పరీక్షలు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని, డాక్టర్ మీనాక్షి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా జిల్లాలో సుమారు 220 పాఠశాలల్లో 51, 954 మంది విద్యార్థులు ఉన్నారని, వారికి కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నా మన్నారు. పారా మెడికల్ ఆఫ్తాల్మిక్ ఆఫీసర్‌లు లేదా అసిస్టెంట్‌లు కంటి పరీక్షలు చేసి వారిలో 3557 మందికి కళ్లద్దలు ఉచితంగా ప్రభుత్వమే ఏర్పాటు చేసేలా ఆగస్ట్ 1వ తేదీ నుండి 3 నెలల లోపు పూర్తి చేసేలా కార్యక్రమాని రూపొందించడ మైనదని తెలిపారు. దీనిని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని తెలియ చేసారు.

వరద సహాయం పంపిణీ చేసిన తహాశీల్దార్

వి.ఆర్.పురం.జులై 31 (ఆంధ్రపత్రిక):ఫ్లడ్ నోడల్ ఆఫీసర్ సబ్ కలెక్టర్ ఆదేశాలతో మండల తహాశీల్దార్ సయ్యద్.మౌలనా ఫాజిల్ స్థానిక ప్రజాప్రతినిధుల సమక్షంలో వరద సహాయం పంపిణీ చేశారు. వి.ఆర్. పురం మండలం పెదమట్టపల్లి(915) చిన్నమట్టపల్లి(1216) ములకనపల్లి(655) కుందులూరు(503) పంచాయతీలు వాటి హేబిటేషన్స్‌లలో కార్డుదారులు కార్డులు లేని వారికి శబరి–గోదావరి వరద బాధిత 3,289 కుటుంబాల వారికి "ప్రభుత్వ ప్రత్యేక ఆర్థిక సహాయ" సొమ్ము ఒక్కో కుటుంబానికి రూ.3000/– చొప్పున 1,00,00,000/– (కోటి రూపాయలను) అధికారులు, ప్రజా ప్రతినిధుల, ఫ్లడ్ కమిటీల సమక్షంలో పంపిణీ చేశారు. ఫ్లడ్ ఫ్రీ రైస్ ఒక్కో కుటుంబానికి 25కె.జి.ల చొప్పున వడ్డిగూడెం, విఆర్ పురం, ధర్మ తాళ్ల గూడెంలలో 1939 కుటుంబాల వారికి రైస్ పంపిణీ జరుగుచున్నది.పామాయిల్ కందిపప్పు కూరగాయలు రావలసి ఉన్నది. మండలంలోని మిగిలిన గ్రామాలకు రేపు ఫ్లడ్ ఫ్రీ రైస్ పంపిణీ చేస్తామని యం.ఆర్.ఓ.ఫాజిల్ తెలియజేసారు.



నిందితులను అరెస్టు చేయాలి

- జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఐపీఎస్

అనకాపల్లి, జూలై 31 (ఆంధ్రపత్రిక):జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎం.దీపిక ఐపీఎస్ నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించి, దర్యాప్తులో ఉన్న సాధారణ, తీవ్రమైన మరియు ముఖ్యమైన కేసులు, ప్రాపర్టీ కేసులు, 174 సీఆర్పీసీ కేసులు, గంజాయి కేసులు మరియు మిస్సింగ్ కేసులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమీక్షించి ఆయా కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలను సంబంధిత అధికారుల నుండి తెలుసుకొని త్వరితగతిన దర్యాప్తు చేయుటకు పలు సూచనలు చేశారు. గంజాయి అక్రమ రవాణా జరిగే ఆంధ్ర, ఒడిస్సా సరిహద్దు జిల్లాల నుండి మరియు ఏజెన్సీ ప్రాంతం వైపు నుండి వివిధ మార్గాల్లో గంజాయి అక్రమ రవాణాను గుర్తించడం, ఇంటిలిజెన్స్ సమాచారాన్ని సేకరించి ఆకస్మిక, డైనమిక్ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. ఫార్వర్డ్, బ్యాక్ వర్డ్ లింకులను గుర్తించి, గంజాయి అక్రమ రవాణా కేసుల్లో తప్పించుకుని తిరుగుతున్న నిందితులను అరెస్టులు చేయాలన్నారు. గంజాయి అక్రమ రవాణా కేసుల్లో పోలీస్ సిబ్బంది పాత్ర ఉన్నట్లు విచారణలో వెల్లడైతే ఎంతటి వారైనా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలకు నేరాలు పట్ల మరియు సైబర్ క్రైమ్స్ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు విజిబుల్ పోలీసింగ్ నిర్వహిస్తూ, ఎన్ఫోర్స్మెంట్ కేసులు ఎక్కువ నమోదు చేయాలన్నారు. ప్రజలకు రోడ్డు భద్రతా నియమాల పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఈ నేర సమీక్ష సమావేశంలో ప్రతిభ కనబరిచిన 15 మంది పోలీసు అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు. విజయ భాస్కర్, ఎస్.బి డీఎస్పీ బి.అప్పారావు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి.సత్యనారాయణ, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఇనస్పెక్టర్‌లు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, అప్పలనాయుడు, గణేష్, సతీష్, మన్మధరావు, నరసింహమూర్తి మరియు సంజీవరావు, ఎస్సైలు రామారావు, రఘువర్మ, జిల్లా సీఐలు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

పొట్టిలంకలో పశుగ్రాసం పంపిణీ

- కలెక్టర్ మహేష్ కుమార్

అయినవిల్లి, జూలై 31 (ఆంధ్రపత్రిక):గోదావరి వరద ముంపు ప్రభావంతో పచ్చిక బయళ్ళు, ఎండు గడ్డి ముంపు బారిన పడడంతో పశుగ్రాసం లభించక పశువులు ఆకలితో అలమటించకుండా ఉండేందుకై టోటల్ మిక్సర్ రేషన్ (దాణా) ను సరఫరా చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిధిలోని పొట్టి లంక గ్రామంలో పశుగ్రాస దాణా పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఆయన చేతుల మీదుగా పశువుల రైతాంగానికి 25 కేజీలు చొప్పున ఐదు రోజులకు సరిపడే టిఎంఆర్ దాణాను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరద ముంపు ప్రభావం వల్ల పశువులకు ఏర్పడిన పశుగ్రాస కొరతను ప్రభుత్వం గుర్తించి టిఎమ్ఆర్ సరఫరాకై చర్యలు చేపట్టిందని దీనిలో భాగంగా అయినవిల్లి మండల లోని పశువుల కొరకు 32 టన్నుల టిఎమ్ఆర్ (దాణా) పశుసంవర్ధక శాఖ ద్వారా ఉచితంగా సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకట్రా వు, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పదక సంచాలకులు వి.శివ శంకర్ ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ, ఎంపీడీవో టీ సూర్యనారాయణ మూర్తి, పశువైద్యశాధికారి రవీంద్ర, పొట్టిలంక సర్పంచ్ కె.వెంకటలక్ష్మి, కొండకుదురు సర్పంచ్ మేడిది దుర్గాప్రసాద్, ఎంపీటీసీ గుర్రాల రమాదేవి, తాసిల్దార్ డిఎల్ ప్రమ ద్వార, మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శి, రెవెన్యూ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కోరుకొండలో బంగారు వరలక్ష్మి

కానుక 2కు లక్కీ డిప్

విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన ఆధ్వర్యం... కంబాల శ్రీనివాసరావు చేతుల మీదుగా వరలక్ష్మి రూపులు...

కోరుకొండ, జూలై 31 (ఆంధ్రపత్రిక): విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 48 మంది మహిళలకు ఉచిత బంగారు వరలక్ష్మి కానుక రూపులను మండల కేంద్రమైన కోరుకొండలో బుధవారం అందజేశారు. బంగారు వరలక్ష్మి కానుక 2 రిజిస్ట్రేషన్ కార్యక్రమంలో కోరుకొండ పరిసర గ్రామాలకు చెందిన సుమారు 2,000 మంది మహిళలు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. వారి నుండి 48 మంది మహిళలకు లక్కీ డిప్ నిర్వహించి ఉచిత బంగారు వరలక్ష్మి రూపులను కంబాల శ్రీనివాసరావు దంపతులు, గోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్నదొర చేతుల మీదుగా అందజేశారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో హాజరైన మహిళలను ఉద్దేశించి కంబాల శ్రీనివాసరావు మాట్లా డుతూ, హిందూ ధర్మాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే లక్ష్యంతో ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగానే వరలక్ష్మి వ్రతం పర్వదినం పురస్కరించుకొని మహిళలకు బంగారు వరలక్ష్మి కానుక ఉచితంగా అందజేయడం జరుగుతుందని విశ్వ హిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివా సరావు వెల్లడించారు. గత ఏడాది గోకవరం మండలంలో మాత్రమే నిర్వహించామని, ఈ ఏడాది ఈ కార్యక్రమాన్ని మరికొన్ని మండలాలకు విస్తరించడం జరిగిందన్నారు. ప్రస్తుత ఈ ఏడాది 400 మంది మహిళలకు అన్ని మండలాల్లో లక్కీ డిప్ ద్వారా ఎంపికైన వారికి

వరలక్ష్మీ రూపు అందజేయడం జరుగుతుందన్నారు. హిందూ ధర్మం కోసం చేపట్టిన కార్యక్రమాలు, అందించిన సేవలు, ప్రజా సేవల కోసం, ఆధ్యాత్మిక సేవల కోసం, మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందన్నారు. ఒక్క గోకవరంలోనే కోటి రూపాయలు ఖర్చు చేసామని వెల్లడించారు. కుల మతాలకతీతంగా అందించిన సేవా కార్యక్రమాలను ఆయన సమగ్రంగా వెల్లడించారు. మండల కేంద్రమైన కోరుకొండలో శ్రీ వల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మండపం నందు వరలక్ష్మి బంగారు కానుక 2 కోసం దరఖాస్తు చేసుకున్న సుమారు 2 వేల మంది మహిళల నుండి లక్కీ డిప్ నిర్వహించి 7 వేల 500 రూపాయలు విలువ కలిగిన ఒక గ్రాము బంగారు రూపును లక్కి డిప్ లో ఎంపికైన 48 మందికి బంగారు వరలక్ష్మీ రూపు ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళలు హాజరైయ్యారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న కంబాల శ్రీనివాసరావును స్థానికులు ఘనంగా సత్కరించారు. ఆయన అందిస్తున్న సేవలను పలువురు కొనియాడారు. కోరుకొండలో ముందుగా శ్రీవల్లి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారికి కంబాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో గోకవరం గ్రామ పెద్ద దాసరి తమ్మన్నదొర, వరసాల కుమారి ప్రసాద్, తామెర్ల రాంబాబు, ఇనుకోటి బాపన్నదొర, మామిడి అయ్యప్ప, వల్లూరి జగన్నాథ శర్మ, కోరుకొండ గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజ వీర గణేష్, మాజీ సర్పంచ్ కటకం అన్న పూర్ణాచలం, బదిరెడ్డి దొర తులసి, శీలం ఏడుకొండలు, అడబాల దుర్గాప్రసాద్, తెలగంశెట్టి శివ, గోకవరం మండల బిజెపి అధ్యక్షులు రెడ్డి, తిరుమల చిట్టిబాబు, రాయి సాయి గంగాధర్ నాయుడు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రధాన ఉపాధ్యాయ విరమణ

మునగపాక, జూలై 31 (ఆంధ్రపత్రిక):ఎలమంచిలి నియోజకవర్గ మునగపాక మండలం వాడ్రపల్లి గ్రామంలో బర్రె రత్నం రాజు 40 సంవత్సరాల సుదీర్ఘకాలంలో ఉపాధ్యాయ వృత్తికి అంకితమై ఎందరినో ఉత్తమ పౌరులుగా తయారుచేసి విలువలకే వన్నెలను తెచ్చి ఉపాధ్యాయ లోకంలో రాజుగా ఎదిగి మనందరి హృదయాల్లో తిరస్తాయిని సంపాదించుకున్న మనందరి మాస్టారు బర్రెరత్నం రాజు గారి ప్రధానోపాధ్యాయులు రిటైర్మెంట్ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అనకాపల్లి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మల్ల రాజేష్ తెలిపి, సాలువ పూలమాలలతో సత్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ప్రెసిడెంట్ గుబ్బల సత్యనారాయణ, టిడిపి గ్రామ శాఖ అధ్యక్షుడు సూరిశెట్టి రాము, కూటమి సభ్యులు, స్కూల్ టీచర్లు, విద్యార్థులు మరియు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగినది.

తంటికొండ వెంకన్న హుండీల లెక్కింపు

- 8 లక్షల 23 వేల 298 రూపాయలు ఆదాయం

గోకవరం,జూలై 31 (ఆంధ్రపత్రిక):గోకవరం మండలం తంటికొండ గ్రామంలో శ్రీ వేంటేశ్వరస్వామి దేవస్థానం నందు బుధవారం స్వామివారి ఆలయ హుండీలను లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, గ్రామస్తులు, రెవెన్యూ, పోలీసు, బ్యాంక్ తదితర ప్రభుత్వ శాఖల సిబ్బంది తదితరుల సమక్షంలో శ్రీ స్వామి వారి హుండీలు తెరచి లెక్కించగా 5 నెలల 22 రోజులకు గాను 8 లక్షల 23 వేల 298 రూపాయలు స్వామివారికి హుండీల ఆదాయం లభించింది. కోరుకొండ వి. వి. రెడ్డి పంతులు సత్రం కార్యనిర్వాహణాధికారి పాటి సత్యనారాయణ, తంటికొండ దేవస్థానం సీనియర్ అసిస్టెంట్ వి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినీ, విద్యార్థులకు స్కూల్ కిట్స్ పంపిణీ

అయినవిల్లి, జూలై 31 (ఆంధ్రపత్రిక):అయినవిల్లి మండల వీరవల్లిపాలెం గ్రామం పివిజి రాజు మండల ఎంపీ ఎలిమెంటరీ స్కూల్ వద్ద ప్రభుత్వం విద్యార్థులకు మంజూరు చేసిన విద్యా కానుక కిట్లను ,బ్యాగ్లు, స్కూల్ యూనిఫామ్ పిల్లలకు షూలు పంపిణీ సర్పంచ్ సలాది బుచ్చిరాజు చేసినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముద్దన లక్ష్మణరావు, ప్రధాన ఉపాధ్యాయులు నేరేడిమిల్లి సత్యనారాయణ, ముఖ్య అతిథులుగా వీరవల్లిపాలెం గ్రామం సర్పంచ్ సలాది బుచ్చిరాజు, అయినవిల్లి మండలం తెలుగుయువత అధ్యక్షులు మేడిశెట్టి అంజిబాబు, జనసేన గ్రామశాఖ అధ్యక్షులు పురంశెట్టి అరుణ్ కుమార్, చవాకుల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. అదేవిధంగా ముద్రగడ నాగయ్య జిల్లా పరిషత్ హై స్కూల్లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని తనిఖీ చేసినారు. మధ్యాహ్న భోజన పథకం స్కూలు విద్యార్థిని విద్యార్థులను కలసి భోజనం చేసినారు. ముఖ్యంగా స్కూల్ పరిసర ప్రాంతాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, పై చదువులు కొరకు ప్రభుత్వం అన్ని విధాల విద్యార్థులకు కార్పొరేటర్ స్థాయిలో విద్యా విధానాన్ని రూపొందించిందని తెలిపినారు. హై స్కూల్ హెచ్ఎం అడపాల సత్యనారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, సిబ్బంది డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథక సిబ్బంది ఉన్నారు.

ఆంధ్రపత్రిక

జిల్లాలకు విలేఖరులు కావలెను

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం - 1914

విజయనగరం,అనకాపల్లి జిల్లాలోని నియోజకవర్గాలకు మరియు మండలాల వారిగా విలేఖర్లు కావలెను.

అచ్యుతాపురం, మునగపాక, యలమంచిలి, వి.మాడుగుల, బుచ్చయ్యపేట, పాయకారావు పేట, నర్సీపట్నం, విజయనగరం, ఎస్.కోట, జామి, వేపాడ, గజపతినగరం, నెల్లిమర్ల, చీపురుపల్లి, బొబ్బిలి, ఎల్.కోట, రాజాం.

ఆసక్తి గలవారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు
9849998069, 8639287624

3న డోన్‌లో జాబ్ మేళా

నిరుద్యోగులకు సదావకాశం

డోన్, జూలై 31 (ఆంధ్రపత్రిక): నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఈ నెల 3వ తేదీన నిరుద్యోగ యువత కోసం జాబ్ మేళ నిర్వహిస్తున్నట్లు డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ, ఫార్మసీ, సెక్యూరిటీ తదితర రంగాలలో ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ఏర్పాట్లు చేశామని ఆయన అన్నారు. ఉపాధి కోసం ఎదురు చూస్తున్న 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల వయసు వరకు ఉన్న వారు ఈ జాబ్ మేళా లో పాల్గొని అర్హతలకు తగిన ఉద్యోగాన్ని పొందే అవకాశం ఉందని ఎంఎల్ఏ అన్నారు. అలాగే 5వ తరగతి నుంచి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన వారు ఈ మేళాలో పాల్గొనవచ్చని తెలిపారు. జాబ్ మేళా 3వ తేదీ ఉదయం 10 గంటలకు పట్టణంలోని నెహ్రూ నగర్ సాయిశ్రీ డిగ్రి కాలేజ్ లో ప్రారంభమవుతుందన్నారు. ఆసక్తి ఉన్న నిరుద్యోగులు https://bit.ly/DhoneJOBS లింక్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని స్పష్టం చేశారు. అలాగే తన కార్యాలయం పంపిణీ చేస్తున్న కర పత్రాలలో ఉన్న క్యూ ఆర్ కోడ్ ను స్కాన్ చేసి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని సూచించారు.

జాబ్ మేళాలో పాల్గొను అభ్యర్థులు పూర్తి వివరాలతో కూడిన బయోడేటాఫారం, రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, విద్యార్హతలకు సంబంధించిన జిరాక్స్ సర్టిఫికేట్స్ తో హాజరు కావలెనని ఎంఎల్ఏ వెల్లడించారు. ఈ మేళా లో పాల్గొనే వారు ఎలాంటి రుసుము చెల్లించవద్దని స్పష్టం చేశారు. నిరుద్యోగ యువతీ యువకులు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నిరుద్యోగుల నుంచి సొమ్ము వసూలు చేస్తే కఠిన చర్యలు ఉంటాయని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి హెచ్చరించారు.

మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను

కలిసిన పురం వైస్సార్సీపీ నాయకులు

హిందూపురం, జులై 31 (ఆంధ్రపత్రిక) : బెంగళూరు విమానాశ్రయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దంపతులను నియోజకవర్గ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా కో-ఆర్డినేటర్ నక్కలపల్లి ప్రణయ్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం పై చర్చించారు. పార్టీ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు మీడియాకు తెలపాలని, అలాగే మీడియా పరంగా చురుగ్గా పని చేయాలని ప్రణయ్ రెడ్డికి వైఎస్ జగన్ సూచించారు.

జర్నలిస్టుల సేవలు

సమాజానికి ఎంతో అవసరం

హిందూపురం, జులై 31 (ఆంధ్రపత్రిక) : పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ లో నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులపై ఎంతో గౌరవంతో ముందుకు వచ్చిన రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి సహకారంతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ (ప్రమాద బీమా) చేయించే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజం కోసం ఎంతగానో కృషి చేస్తున్న జర్నలిస్టులు వార్తలు సేకరించే క్రమంలో వారి కృషి ఎంతో అభినందనీయమన్నారు. అయితే ఏదైనా దురదృష్టవశాత్తు ప్రమాదానికి గురైతే వారి కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులకు గురికాకూడదనే నా గొప్ప ఆలోచనతో జర్నలిస్టులకు పోస్టల్ ఇన్సూరెన్స్ ను చేయించాలని నిర్ణయించుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా ఈ ఇన్సూరెన్స్‌ను ఐదు సంవత్సరాలు పాటు నేనే స్వయంగా నగదును చెల్లిస్తానని రెడ్డి చేసే అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేష్ రెడ్డికి ప్రెస్ క్లబ్ కమిటీ అధ్యక్షులు రామాంజనేయులు, కార్యదర్శి ప్రశాంత్, గౌరవ అధ్యక్షులు ప్రకాష్, ఉపాధ్యక్షులు రమేష్,అల్లిపిరా, రమేష్, సలహాదారులు సురేష్ రెడ్డి, ప్రధాన కార్యనిర్వాహక అధ్యక్షులు షబ్బీర్, సహాయ కార్యదర్శిలు రాజేష్,చరణ్, జబీబుల్లా, కమిటీ మెంబర్లు కృతజ్ఞతలు తెలుపుతూ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సీనియర్ మేనేజర్ మురళితో పాటు డి.ఓ.పి.ఎల్.ఐ నరసింహమూర్తి, డి జి.ఎస్.బి.పి.ఎం.ఎస్ నాగరాజు రావు, మౌలాలి,నాగమణి,హరి లింగేశ్వర్,సురేఖ,తేజస్విని,తిప్పేస్వామిలు పాల్గొన్నారు.

గుడ్డం కోనేరులో

పూడికతీత పనులు ప్రారంభం

హిందూపురం, జులై 31 (ఆంధ్రపత్రిక) : రాబోవు వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా వినాయక విగ్రహాలు నిమజ్జనం చేసే గుడ్డం కోనేరులో పూడికతీత పనులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో ప్రతి ఏడాది దాదాపు 200 వినాయక విగ్రహా విగ్రహాలు కోనేరు నీటిలో నిమజ్జనం చేస్తున్నడంతో ఆ ప్రాంతమంతా మట్టితో పూడక పోవడం, చుట్టూ ప్రక్కల విపరీతంగా ముళ్ళ చెట్లు పెరిగి అపరిశుభ్రతంగా నెలకొంది. ఈ విషయాన్ని మునిసిపల్ మాజీ చైర్మన్ బిఎస్ విద్యా సాగర్ మునిసిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యగా మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనపరిచి మున్సిపల్ సిబ్బందిచే జెసిబి యంత్రాలతో గుడ్డం కోనేరులో పూడికతీత పనులు ప్రారంభించారు. వినాయక చవితి ఉత్సవాలు ఇంకా నెలరోజులకు పైగా ఉన్నప్పటికీ ఇప్పటి నుండే ఆ ప్రాంతం అంతయు పరిశుభ్రతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారు. పూడిక తీత పనులు అనంతరం కోనేరులోకి మంచినీరు వదిలి వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమానికి సిద్ధం చేయనున్నారు.

రాయల్ గోపాల్ సౌజన్యంతో

అన్నదాన కార్యక్రమం

హిందూపురం, జులై 31 (ఆంధ్రపత్రిక) : శ్రీ కైవా రం తాతయ్య ఆశీర్వాదంతో సద్గురు యోగినారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన కార్యక్రమంలో భాగంగా మంగళ వారం శ్రీ పేట వెంకటరమణ స్వామి దేవాలయ మాజీ చైర్మన్ రాయల్ గోపాల్ సతీమణి స్వర్గీయ భారతి జ్ఞాపకార్థంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దాతల సహకారంతో పట్టణ గ్రామీణ ప్రాంతాల నిరుపేదల ప్రజల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన నిత్యన్నదాన కార్యక్రమానికి తమ వంతు సహాయం చేయాలన్న ఉద్దేశంతో స్వర్గీయ భారతి జ్ఞాపకార్థంగా ఒక్కరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు రాయల్ గోపాల్ తెలిపారు. నారాయణ సేవా సమితి సభ్యులతో కలిసి రాయల్ గోపాల్, ఆయన కుమార్తె పిజి కుశల పేదలకు నాణ్యమైన అన్నం,సాంబార్,మజ్జిగ వడ్డించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పట్టణంలోఎంతో మంది నిరుపేదలు అనాథలు అన్నం లేక అలమటిస్తున్నారని అలాంటి వారికి నారాయణ సేవా సమితి వారు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం ఎంతగానో ఊరటని స్తుందని రాయల్ గోపాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఒక్కరోజు అన్నదాన కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన రాయల్ గోపాల్ కుటుంబ సభ్యులకు నారాయణ సేవా సమితి వారు కృతజ్ఞత లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కైవారం తాతయ్య నారాయణ సేవా సమితి సభ్యులు రవి,గొల్లన్న, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

చంద్ర కృష్ణ నాయుడు కర్మ క్రియలకు

హాజరైన డా.చంద్రప్ప

శ్రీకాళహస్తి,జూలై 31 (ఆంధ్రపత్రిక): శ్రీకాళహస్తి నియోజకవర్గం, రేణిగుంట మండలం మల్లవరం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు చంద్ర కృష్ణమ నాయుడు కర్మ క్రియల కార్యక్రమంలో తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప బుధవారం పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తూ నివాళులు అర్పించారు. వీరితోపాటు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య తప్పనిసరి

12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్

శ్రీకాళహస్తి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ప్రతి ఒక్కరికి ఆరోగ్యం, విద్య తప్పనిసరిని 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్ అన్నారు. అలాగే గిరిజన హక్కుల పరిరక్షణ, అమలు పై అవగాహన కార్యక్రమం లో ఆయన బుధవారం పాల్గొన్నారు. హైకోర్టు ఆదేశాల మేరకు శ్రీకాళహస్తి పట్నంలోని తుఫాన్ సెంటర్ నందు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశారు . ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి 12వ అదనపు జిల్లా జడ్జి శ్రీనివాస్ నాయక్, పోలీస్ శాఖ అధికారులు, న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, కోర్టు సిబ్బంది, శ్రీకాళహస్తి ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ ,సిబ్బంది, తుఫాన్ సెంటర్ నివాసులు పాల్గొన్నారు. ముందుగా గౌరవన్యాయమూర్తి వారు మెడికల్ క్యాంపును ప్రారంభించారు. న్యాయమూర్తి శ్రీనివాస్ నాయక్ మాట్లాడుతూ.... గిరిజనులకు వారి హక్కుల పరిరక్షణపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం పరిస్థితులలో ప్రతి ఇంట్లోనూ ఆరోగ్యం, విద్య తప్పనిసరిగా ఉండాలని, మన ఆరోగ్యం మనమే జాగ్రత్తగా చూసుకోవాలని అన్నారు. అలాగే విద్య మన సంస్కారాన్ని, మన కుటుంబాన్ని కాపాడుతుందని తెలిపారు. బాల్య వివాహాలు నిర్మూలించాలని తెలిపారు. మీకేమైనా సమస్య ఉంటే ఒక అర్జీ రాసి కోర్ట్ లో అందించినచో మీకు ఉచిత సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. అలాగే ఈ మెడికల్ క్యాంపు ను తుఫాన్ సెంటర్ వాళ్ళు ఉపయోగించుకోవాలని తెలిపారు.

చియ్యవరం సచివాలయ

డిజిటల్ అసిస్టెంట్‌కు సన్మానం

తొట్టంబేడు, జూలై 31 (ఆంధ్రపత్రిక): తొట్టంబేడు మండలంలోని చియ్యవరం సచివాలయ డిజిటల్ అసిస్టెంట్ గా పని చేయుచున్న వి. ఉదయ భాస్కర్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఐజాక్ ప్రవీణ్,ఈ ఓ ఆర్ డి తరుణాక్షి రెడ్డి,కార్యాలయ ఏవో మధుసూదన్ రెడ్డి శాలువాతో బుధవారం సత్కరించారు. ఈనెల 23వ తేదీ నుండి 27వ తేదీ వరకు జరిగిన ప్రత్యేక ఆధార్ కేంద్రాల నిర్వహణలో అంకితభావంతో పనిచేసి బసవయ్య పాలెం, పెద్ద కన్నలి, పొయ్య, ఇలగనూరు , రౌతు సూరమాల సచివాలయ పరిధిలో మొత్తం 159 మందికి ఉదయ భాస్కర్ ఆధార్ సేవలు అందించారు. ఈ సందర్భంగా అతని సేవలను ప్రశంసిస్తూ అధికారులు , సిబ్బంది సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూడి, చియ్యవరం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మా కార్యకర్తల జోలికి వస్తే

సహించే ప్రసక్తే లేదు

డోన్, జూలై 31 (ఆంధ్రపత్రిక): ప్యాపిలి మండలం పోదొడ్డి గ్రామంలో గత కొద్దిరోజుల క్రితం వైసీపీ నాయకులదాడిలో తీవ్రంగా గాయపడిన టిడిపి నాయకులు నారాయణ కుటుంబాన్ని డోన్ మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై నాగేశ్వరావు యాదవ్‌లు బుధవారం పరామర్శించారు. మీకుటుంబానికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన 40 రోజులలోనే చాలా పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరిగెత్తిస్తున్నారని, మన రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిన మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్‌లో ముఖం చూపించుకోలేక ఆంధ్ర రాష్ట్రాన్ని వదిలి తెలంగాణ రాష్ట్రంలో పోయి ప్రెస్ మీట్ పెడుతున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా అప్పులలో ముంచడానికి మీ ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తుందని ఆరభించారు. మీరు మన రాష్ట్రం గురించి మన నియోజకవర్గ గురించి మాట్లాడాలి అంటే స్థానికంగా ఉండాలి తప్ప రాష్ట్రం వదిలి పోవడం కాదు ఓడిన గెలిచిన ప్రజల మధ్య ఉండాలి తప్ప ఇలా రాష్ట్రం వదిలి వెళ్ళకూడదని అన్నారు అలాగే తొందరలోనే డోన్ నియోజకవర్గం లో అన్ని చెరువులను నీటితో నింపే కార్యక్రమం పూర్తి చేస్తామని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా మేము అండగా ఉంటామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. మా కార్యకర్తల జోలికి ఎవరైనా వస్తే వదిలిపెట్టే ప్రసక్తే లేదని, చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో దేశం నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

హంద్రీనీవాకు వెంటనే నీళ్లు వదలాలి

దేవనకొండ, జూలై 31 (ఆంధ్రపత్రిక): కృష్ణా పరివాహ ప్రాంతాలలో అదేవిధంగా తుంగభద్ర బేసిన్లో కురిసిన వర్షాల వలన ఇప్పటికే కృష్ణ, తుంగభద్ర నదుల మీద ఉన్న ప్రాజెక్టులను నిండి శ్రీశైలం ప్రాజెక్టు కూడా గేట్లు ఎత్తారని అయితే హంద్రీ నివాకు నీళ్లు వదులక పోవడం రాయలసీమ ప్రాంత రైతాంగానికి తీవ్ర నష్టదాయకమని వెంటనే హంద్రీనీవాకు నీళ్లు వదలాలని సిపిఎం పార్టీ జిల్లా నాయకులు బి వీర శేఖర్ మాట్లాడుతూ శ్రీశైలం రిజర్వాయర్ నుండి గాలేరు నగరి, వెలుగోడు రిజర్వా యర్, మరియు తెలుగంగ తదితర సాగునీటి కాలువలకు నీటిని విడుదల చేసిన ప్రభుత్వం హంద్రీనీవా కు నీళ్లు విడుదల చేయలేదని దీనికి కారణంగా కర్నూలు - గుంటూరు హైవే రోడ్డు మార్గం నిర్మిస్తున్న కాంట్రాక్టర్ బ్రాహ్మణ కొట్కూరు దగ్గర హంద్రీనీవా కాలువపై దారి మళ్లింపు నిర్మాణం చేయడం వలన ఆటంకం ఏర్పడుతుందని అధికారులు చెప్తున్నారని, జూన్ చివరినాటికి రోడ్డు మళ్లింపు నిర్మాణం పూర్తి చేసి నీటిపారుదల శాఖకు అందజేస్తామని హామీ ఇచ్చిన హైవే కాంట్రాక్టర్ తీవ్ర నిర్లక్ష్యం వలన నేటికీ నిర్మాణం పూర్తి కాకుండా హంద్రీనీవా నుండి నీటి విడుదలకు అడ్డంకిగా మారిన నేపథ్యంలో హైవే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు, రాయలసీమ కరువుకు పరిష్కారంగా ఆరు లక్షల ఎకరాలకు సాగునీరు దాదాపుగా 35 లక్షల మంది జనాభాకు తాగునీరు సౌకర్యం గల ఈ ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు,నీటి విడుదల ఒకరోజు ఆలస్యమేనా దాని ప్రభావం రైతంగంపై తీవ్రంగా పడుతుందని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి హంద్రీనీవాకు నీటిని విడుదల చేయాలని వారు కోరారు. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ ఆరంభంలో మంచి వర్షాలు పడ్డ జులై మాసంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని పంటలు ఎండిపోయే పరిస్థితికి వచ్చాయని ప్రభుత్వం పరిస్థితిని గమనించి హంద్రీనీవాకు నీటిని విడుదల చేయడం ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని వారు కోరారు విడుదల చేయకపోతే రైతాంగంతో కలిసి సిపిఎం ఉద్యమిస్తుందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం సిఐటి యు నాయకులు అశోకు ఈ సూపు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

భక్తుల దర్శనార్థం బస్‌స్టాండ్ నుంచి ఆలయం వరకు ఉచిత బస్సు ఏర్పాటు చేస్తాం
శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్‌రెడ్డి

శ్రీకాళహస్తి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆలయ ప్రతిష్ట పెంపొందించే విధంగాఆలయ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక చేస్తున్నట్లు, అదేవిధంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా చూస్తామని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయ ప్రతిష్ట పెంపొందించే విధంగా ఆలయ అభివృద్ధికి ప్రక్షాళన చేపట్టనున్నట్లు తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానంనందు ఆలయ ఇఓ, అధికారులతో బుధవారం సమీక్ష సమావేశంను ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి దేవస్థానం ప్రతిష్ట పెంపొందించే విధంగా ఆలయఅభివృద్ధి చేసి ప్రక్షాళన చేసి చూపిస్తామని తెలియజేశారు. శ్రీ కాళహస్తి దేవస్థానం దర్శనార్థం సుధీర తీరాలనుంచి శ్రీకాళహస్తికి వచ్చే భక్తులకు ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఉచిత బస్సులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి భక్తులకు ఎవరైనా ఇబ్బందులు పెడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి వచ్చే భక్తులు డిజిటల్ మనీతో టికెట్లు కొనే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నాని తెలిపారు. రేణిగుంట విమానాశ్రమం నందు శ్రీ కాళహస్తి దేవస్థాన సంబంధించిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తామని, దేవస్థానానికి వచ్చే భక్తులు ఎయిర్ పోర్ట్ నుండే ఆన్లైన్లో టికెట్లు బుక్ చేసుకుని నేరుగా దేవస్థానానికి వచ్చి రాహు కేతువు నిర్వహించుకునే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలియజేశారు. రాహు కేతు పూజలు రోజుకి 50,000 పెరిగే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని, డోనర్స్‌తోపాటు సెలబ్రేటిలను తీసుకుని వచ్చి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని, తద్వారా శ్రీకాళహస్తి దేవస్థానం చరిత్ర మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఎంత అద్భుతంగా నిర్వహిస్తున్నామో దసదిశల వ్యాప్తి చెందే విధంగా కార్యాచరణ చేపడుతున్నామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానం పరిసర ప్రాంతాలలో అన్ని రాష్ట్రాలకు సంబంధించిన భవనాలను నిర్మిస్తున్నామని, తద్వారా ఆయా రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులకు ఇక్కడ మెరుగైన సౌకర్యాలు కలిగించే విధంగా ఏర్పాట్లు నిర్వహిస్తున్నామన్నారు. శ్రీకాళహస్తి దేవస్థానానికి విద్యుత్ బిల్ అధికంగా వస్తుందని, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేసి శ్రీకాళహస్తి దేవస్థానం కావలసిన విద్యుత్ సోలార్ ప్లాంట్ ద్వారా అందించే విధంగా కార్యాచరణ చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం నందు సెంట్రల్ ఏసి ఏర్పాటు చేసి చల్లటి వాతావరణంలో భక్తులు స్వామివారిని దర్శించిన విధంగా కార్యాచరణ చేపడుతున్నట్లు వెల్లడించారు. అత్యంత పురాతనమైన గుడిమల్లం ఆలయం అభివృద్ధి చేసే విధంగా కార్యాచరణ. మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు భారతదేశ వ్యాప్తంగా తెలియజేసే విధంగా అన్ని రాష్ట్రాలకు సంబంధించిన పత్రికలు మీడియాల ద్వారా ఈ పర్యాయం ప్రచారం నిర్వహించి, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు దేశవ్యాప్తంగా తెలియజేసే విధంగా నిర్వహిస్తామన్నారు. పూణేకి చెందిన భక్తులు శ్రీకాళహస్తి ఆలయ పైభాగం పురాతన పద్ధతులతో మరమ్మత్తులు చేయించడం అభినందించదగ్గ విషయం అంటూ వారికి కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ మీడియా సమావేశంలో ఆలయ అధికారులు తదితరులు ఉన్నారు.

ప్రతి కౌలురైతు సి.సి.ఆర్.సి. కార్డు పొంది ఉండాలి : ఏఓ

కె.కోటపాడు, జులై 31 (ఆంధ్రపత్రిక): సాగుచేస్తున్న ప్రతి కౌలురైతు సి.సి.ఆర్.సి.(క్రాప్ కల్టివేటర్స్ రైట్ కార్డు)ను తప్పనిసరిగా పొందిఉండాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.వి సోమశేఖర్ తెలిపారు.బుధవారం మండలంలోని ఎ.కోడూరులో రైతుకు సి.సి.ఆర్.సి.(కౌలు రైతు ధ్రువపత్రం)ను అయన అందచేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడుతూ సి.సి.ఆర్.సి.కార్డు తీసుకున్న రైతులకు ఈ-పంట, పెట్టుబడి సహాయం, పంటల బీమా, ధాన్యం సేకరణ వంటి లబ్ధికి అర్హులని చెప్పారు.కౌలుకార్డును గ్రామంలోగల రైతు సేవా కేంద్రం అధికారికి దరఖాస్తు చేసుకున్నాక వీఆర్వో ద్వారా పొందాలన్నారు. దరఖాస్తుకు కౌలురైతు యొక్క ఆధార్, బ్యాంకు అకౌంట్, ఫోటో, ఫోన్ నెంబర్ ఉండాలని తెలిపారు. అలాగే భూమి గల అసామి యొక్క పట్టాదారు పాస్ బుక్ కాపీ, ఆధార్, ఇద్దరి మధ్య అగ్రిమెంట్ ఉంటే చాలని పేర్కొన్నారు. కౌలురైతుకు ధృవపత్రం ఇవ్వడంవల్ల భూమి యజమానికి ఎటువంటి ఇబ్బంది, నష్టం ఉండదని అయన స్పష్టం చేశారు. ఈ కార్డు యొక్క గడువు కేవలం 11 నెలలు మాత్రమేనని, తరువాత రెన్యువల్ చేసుకోవాలని చెప్పారు.ఇదే విధంగా కాయకూరలు, పండ్ల రైతులు కూడా పొందవచ్చని తెలిపారు. ఇప్పటివరకు 20 రెవిన్యూ గ్రామాలలో 70 సి.సి.ఆర్.సి.కార్డులను అందచేశామని ఏవో సోమశేఖర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో వి.ఆర్.ఒ. అప్పలరాజు, కార్యదర్శి రామకృష్ణ, ఎంపీఈఓ విజయ్, రైతు లెక్కల దేముడు పాల్గొన్నారు.

తల్లిపాల వారోత్సవాలకు అతిథిగా ఎమ్మెల్యే నాయకర్

మొగల్తూరు జులై 31 (ఆంధ్రపత్రిక): మొగల్తూరు ఐసిడిఎస్ కార్యాలయం నందు గురువారం ఉదయం జరిగే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ హాజరవుతున్నారని మొగల్తూరు సి.డి.పి.ఓ.బి.ఊర్మిళ బుధవారం విలేకరులకు తెలిపారు. ప్రాజెక్టు పరిధిలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు విధిగా హాజరు కావాలని ఆమె కోరారు.



విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేత

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ చేతుల మీదుగా పంపిణీ

కోరుకొండ,జులై 31(ఆంధ్రపత్రిక): కోరుకొండ శ్రీ రాజబాబు ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ బుధవారం పాఠ్యపుస్తకాలు అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇంటర్మీడియట్ బోర్డ్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ శారద ఆధ్వర్యంలో ఎమ్మెల్యే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇచ్చిన హామీలు అమలు చేసే దిశగా ముందుకు సాగుతుందని తెలియజేశారు. మరొక ఎన్నికల హామీ నిలబెట్టుకునే క్రమంలో భాగంగా గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని తిరిగి అమల్లోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణను కళాశాలలో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కర్రి లక్ష్మి సరోజా వీరగణేష్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ రామచంద్రరావు, జనసేన మండల పార్టీ కన్వీనర్ అడ్డాల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తెలగంశెట్టి శ్రీను, కోర్పు నరేంద్ర, కళాశాల అధ్యాపకులు ఎన్డీఏ పార్టీ నాయకులు విద్యార్థులు పాల్గొన్నారు.

2న పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కె.కోటపాడు, జులై 31(ఆంధ్రపత్రిక): మండలంలోని గొండుపాలెం విద్యుత్ ఫీడరుకు ఆగస్టు నెల రెండవ తేదీన విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనుందని, వినియోగదారులంతా గమనించి సహకరించాలని ఏపీ ఈపీడీసీఎల్ ఇక్కడి సెక్షన్ (విద్యుత్ సబ్ స్టేషన్) అస్సిస్టెంట్ ఇంజనీర్ ఎం.చంద్రశేఖర్ తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మత్తులు విద్యుత్ తీగలపైనున్న చెట్లకొమ్మలను తొల గించడం తదితర నిర్వహణ పనులు నిమిత్తం విద్యుత్ సరఫరాలో శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అంతరాయం కలగునుందని అయన తెలిపారు. ఈ అసౌకర్యాన్ని మండలంలోని గుల్లేపల్లి, మల్లంపాలెం, చౌడువాడ, గొండుపాలెం గ్రామాల వినియోగదారులు గమనించాలని ఏఈ చంద్రశేఖర్ కోరారు.

పింఛన్లు పంపిణీ ఏర్పాట్లు పూర్తి

ఎంపీడీవో ఉండ్రు బాబ్జిరాజు

మొగల్తూరు,జూలై 31 (ఆంధ్రపత్రిక): పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు మండలంలో ఆగస్టు ఒకటో తేదీ గురువారం 10,733 మంది పింఛన్దారులకు నాలుగు కోట్ల 42 లక్షల 51 వేల రూపాయలు సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మొగల్తూరు ఎంపీడీవో ఉండ్రు బాబ్జి రాజు బుధవారం విలేకరులకు తెలిపారు. మొగల్తూరు మండలంలో గల 20 గ్రామ సచివాలయాలందు పనిచేసే సిబ్బంది పింఛన్దారుల ఇంటింటికి వచ్చి పంపిణీ చేస్తారని ఆయన తెలిపారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు ఒకటో తేదీ ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 3:00 లోపు పింఛన్ల పంపిణీ కార్యక్రమం 100% పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మొగల్తూరు మండలంలో పింఛన్దారులు ఈ అవకాశమును సద్వినోగపరచుకొనవలసినదిగా ఆయన కోరారు. ఈయన వెంట మొగల్తూరు ఎంపీడీవో కార్యాలయ సూపర్డెంట్ ఎన్. సి. హెచ్ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

అసిస్టెంట్ కమిషనర్‌గా నియమితులైన లక్ష్మీనారాయణకు అభినందనలు

మొగల్తూరు,జూలై 31 (ఆంధ్రపత్రిక): పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరు మండలం ముత్యాల పల్లి గ్రామంలో బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ ఈవోగా పనిచేసి ఉన్నత అధికారులు ప్రశంసాలు పొందిన బదిలీఐ మురుమళ్ళ దేవస్థానం గ్రేడ్ వన్ కార్య నిర్వహణ అధికారిగా పనిచేస్తున్న మాచిరాజు లక్ష్మీనారాయణ జిల్లా నూతన అసిస్టెంట్ కమిషనర్‌గా బుధవారం నియమితులయ్యారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నూతన అసిస్టెంట్ కమిషన ర్‌గా నియమించబడ్డ మాచిరాజు లక్ష్మీనారాయణకు పశ్చిమగోదావరి జిల్లా మొగ ల్తూరు మండలం ముత్యాలపల్లి గ్రామంలో బండి ముత్యాలమ్మ అమ్మవారి ఆలయ కార్య నిర్వహణ అధికారి దెందుకూరి రామకృష్ణంరాజు, సిబ్బంది విగ్నేష్ శేఖర్ సూరిబాబు అర్చకులు రాధాకృష్ణ, మరియు గ్రామానికి చెందిన పలువురు లక్ష్మీనారాయణ అభిమానులు పెద్ద ఎత్తున అభినందనలు వ్యక్తం చేశారు.

విధులకు గైర్హాజరు

ఇంచార్జ్ కార్యదర్శులతో సక్రమంగా అందని సేవలు
ఆందోళన చెందుతున్న గ్రామస్తులు

వేపాడ, జూలై 31 (ఆంధ్రపత్రిక): మండలంలోని అరిగిపాలెం పంచాయితీ కార్యదర్శి యశోద గత 8నెలలుగా విధులకు డుమ్మా కొడుతూ వస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 11 నుంచి ఈ ఏడాది జూలై 31వరకూ ఆమె విధులకు హాజరు కాలేదు. నేరుగా ఎంపిడిఓ కార్యాలయంనకు వచ్చి సెలవు పెట్ట కుండా రిజిష్టర్ పోస్ట్‌లో సెలవు చీటిలను ఆమె పంపించినప్పటికి ఎంపిడిఓలు ఆమోదించలేదు. దాంతో పంచాయతీ కార్యదర్శి యశోద ఈ ఏడాది మార్చి 29న విధుల్లో చేరి సెలవు కాలానికి జీతం పెట్టమని కోరగా ఇకపై సక్రమం గా విధులకు హాజరైతే జీతం పెడతామని ఎంపిడిఓ నిశ్చల చెప్పినప్పటికీ వినకుండా మరుసటి రోజు అనగా మార్చి 30వ తేది నుండి ఇప్పటి వరకూ విధులకు డుమ్మా కొడుతూ వస్తున్నారు. ఇదిలా ఉండగా యశోద విధులకు డుమ్మా కొడుతుండడంతో అరిగిపాలెం గ్రామస్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు గాను కొన్నాళ్ళ పాటు సోంపురం పంచాయతీ కార్యదర్శి నాగమణిని, ప్రస్తుతం జగ్గయ్యపేట పంచాయతీ కార్యదర్శి రవిని ఇంచా ర్జీలుగా బాధ్యతలు అప్పగించినప్పటికి సకాలంలో సక్రమంగా సేవలు అందడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. కాగా ఈ విషయమై ఎంపిడిఓ నిశ్చలను వివరణ కోరగా ఎన్నికల విధుల్లో భాగంగా ఎంపిడిఓగా ఇక్కడకు నేను వచ్చిన తర్వాత అరిగిపాలెం పంచాయతీ కార్యదర్శి యశోద నాకు నేరుగా కనిపించలేదన్నారు. ఆమె విధులకు హాజరు కాకపోవడంతో ఈ విషయాన్ని జిల్లా అధికారులకు రాతపూర్వకంగా సమాచారం అందించడం జరిగిందని ఎంపిడిఓ నిశ్చల తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ పెరేడ్‌కు ఎంపికైన సోంపురం హైస్కూల్ విద్యార్థి

అభినందనలు తెలిపిన స్కౌట్ మాస్టర్ రాజు
హర్షం వ్యక్తం చేస్తున్న పాఠశాల సిబ్బంది తల్లిదండ్రులు

వేపాడ, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆగస్టు 1నుండి 14వ తేదీ వరకు విజయవాడలో జరగనున్న రాష్ట్ర స్వాతంత్ర పెరేడ్ శిక్షణా కార్యక్రమానికి మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థి విశ్వనాథ్ రాకేష్ ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు,అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్ బిపిఎ రాజు బుధవారం తెలిపారు.విజయనగరం ప్రాంతంలో జిల్లా కార్యదర్శి వి.చిన్నంనాయుడు, ఆధ్వర్యంలో నిర్వహించిన ఎంపికల్లో జిల్లా నుండి రాష్ట్ర స్వాతంత్ర శిక్షణకు ఎంపికైన నలుగురు విద్యార్థుల్లో తమ పాఠశాలకు చెందిన రాకేష్ ఎంపిక కావడం అభినందనీయమన్నారు.వీరికి ఎస్కార్ట్ టీచర్‌గా బేసిక్ స్కౌట్ మాస్టర్ పి.రమేష్ నాయుడు వ్యవహరించనున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామానికి చెందిన తమ పాఠశాల విద్యార్థి స్వాతంత్ర పెరేడ్ శిక్షణకు ఎంపిక కావడం పట్ల ఆనందంగా ఉందన్నారు. రాకేష్ ఎంపిక పట్ల పాఠశాల అధ్యాపకులు అలాగే సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలపై సమావేశం

కె.కోటపాడు, జులై 31 (ఆంధ్రపత్రిక): ప్రభుత్వం నియమ, నిబంధనల మేరకు "పాఠశాల యాజమాన్య కమిటీ"ల ఎన్నికలు నిర్వహించాలని ఎంఈఓలు కూనిరెడ్డి సత్య నారాయణ, డి.వి.డి.ప్రసాద్ అన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ (ఎస్.ఎం.సి) ఎన్నికల నిమిత్తం మండలంలోని ఎలిమెంటరీ, యుపి, జడ్పీహెచ్ స్కూల్స్ టీచర్స్‌తో బుధవారం ఇక్కడి మండల విద్యాశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓలు మాట్లాడారు. ఆగస్టు ఒకటవ తేదీన ఉదయం 10.00 గంటలకు ఎన్నికల ప్రకటన జారీ. మధ్యాహ్నం 02.00గంటలకు నోటీసు బోర్డులో వోటర్ల లిస్టు ప్రదర్శన. ఐదవ తేదీ ఉదయము 9:00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు వోటర్లలిస్టుపై అభ్యంతరాల స్వీకరణ, పరిష్కారం. అదే రోజు మధ్యాహ్నం 3.00గంటలనుండీ 4:00వరకు నోటీసు బోర్డుపై వోటర్ల తుది జాబితా ప్రదర్శన. 8వ తేదీ ఉదయం7:00 గంటల నుండి మధ్యాహ్నం 1.00గంట వరకు స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ సభ్యుల ఎన్నిక. అదే రోజు మధ్యాహ్నం 1:30గంటలకు ఎస్.ఎం.సి. చైర్మన్, వైస్- చైర్మన్ ఎన్నిక.అనంతరం 2:00 గంటలకు ఎస్.ఎం.సి. చైర్మన్, వైస్- చైర్మన్, సభ్యుల ప్రమాణ స్వీకారం. దీని తర్వాత మధ్యాహ్నం 3:00 గంటల నుండి 3:30 గంటలకు కమిటీ తొలి సమావేశం. నిర్వహించాలని ఎంఈఓ లు సత్యనారాయణ, ప్రసాద్ వివరించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్, పిఆర్.టి.యు. మండల శాఖ అధ్యక్షులు సూరెడ్డి శ్రీనివాసరావు, పోతల నాయుడుబాబు, హెచ్.ఎం.లు కమలకుమారి (కొరువాడ), పద్మావతి(కె.కోటపాడు), శివానందం (మేడిచర్ల), సన్నిబాబు (చౌడువాడ) తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ జగదీశ్వరరావు

వేపాడ, జూలై, 31 (ఆంధ్రపత్రిక): మండలంలోని ముకుందపురం మండల ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖ అధికారి జి.జగదీశ్వరరావు బుధవారం సందర్శించారు.ముందుగా ఆయన పాఠశాల ప్రార్థన నిర్వహణ పరిశీలించారు.అనంతరం పాఠశాల పరిసరాలను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు సలహాలు చేశారు.విద్యార్థులకు విద్యాసామగ్రి పూర్తిస్థాయిలో అందిందా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులతో పలు చతుర్విధ ప్రక్రియలు నిర్వహింపజేసి వారి అభ్యసన నైపుణ్యాలను పరిశీలించారు. అనంతరం డొక్కా సీతమ్మ మధ్యాహ్నం భోజనం పథకం నిర్వహణ, నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి రాంప్రసాద్, కోటేశ్వరరావు తదితర పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

మండల విద్యాశాఖ అధికారి బాలభాస్కరరావు

వేపాడ,జులై,31(ఆంధ్రపత్రిక): ఉపాధ్యాయులు సమయపాలన పాటించి, వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మండల విద్యాశాఖ అధికారి-2 పి.బాల భాస్కరరావు కోరారు.బుధవారం ఆయన పెదగుడిపాల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించారు.ముందుగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఉపాధ్యాయుల డైరీలు, లెసన్ ప్లాన్ లు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ మేరకు ఆయన విద్యార్థుల వర్క్ బుక్స్ కలెక్షన్ పాఠశాల నిర్వహణకు సంబంధించిన అన్ని రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పీఎం పోషణ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించేందుకు విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పి సునంద, పాఠశాల అధ్యాపకులు సోమిరెడ్డి అప్పలనాయుడు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గుడ్డి దర్బార్...

- ఇరిగేషన్ స్థలాలే కాదు నీటిపారుదలశాఖ చెరువులూ మాయం
- అడిగేవారు లేరు....... పట్టించుకునేవారు కానరారు....
- అన్యాక్రాంతం అవుతున్న ఇరిగేషన్ స్థలాలు...
- యథేచ్ఛగా కబ్జాకు గురవుతున జలవనరులశాఖ భూములు
- ఇటు ధవళేశ్వరం నుండి అటు ఏజెన్సీ గోకవరం వరకూ అన్నీ కబ్జాలే
- ఉదాశీనంగా ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయితీ కార్యదర్శులూ...
- మామూళ్ళతో మౌనం వహిస్తున్న అధికారగణం....
- అదే బాటలో పాలకులు కూడా.....

రాజమహేంద్రవరం, జూలై 31 (ఆంధ్రపత్రిక): కోట్ల రూపాయలు విలువైన ఇరిగేషన్ భూములు, స్థలాలు అన్యాక్రాంతం అవుతుంటే పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు. జలవనరులశాఖకు దఖలు పడిన భూములనే కాకుండా ఇరిగేషన్ శాఖపేరుతో ఉన్న చెరువులను కూడా కబ్జాదారులు ఆక్రమించుకునివాటిలో అనధికార కట్టడాలు నిర్మిస్తుంటే వాటిని కట్టడి చేయాల్సిన అధికారులే కట్టలకు ఆశపడటంతో నీటిపాదరుదలశాఖకు చెందిన చెరువులు కనిపించకుండా మాయమవుతున్నాయి. సర్ ఆర్థర్ కాటన్ మహనీయుడు పేరుతో నిర్మించిన కాటన్ బ్యారేజి ఉన్న ధవళేశ్వరంలోనే అనేక ఇరిగేషన్ స్థలాలు అన్యాక్రాంతమైపోయాయి. మిగిలి ఉన్న కొద్దిపాటి స్థలాలను భూ మార్పిడి ముఠా దొంగ సర్వే నంబర్లతో, నకిలీ దస్త్రాలను పుట్టించి రిజిస్ట్రేషన్లు చేయించుకుంటున్నా పట్టించుకున్న దాఖలాలు లేవనే చెప్పాలి. ఇప్పటికే ధవళేశ్వరంలోని ఇరిగేషన్ సర్కిల్ పరిధిలోగల అనేక విలువైన భూములను భూమార్పిడి ముఠా మడతపెట్టేసారు. ఒక్క ధవళేశ్వరంలోనే కాకుండా గోదావరి పరీవాహక ప్రాంతంలో ఉన్న అనేక ప్రాంతాల్లోని ఇరిగేషన్ భూములతో పాటు ఏజెన్సీ ప్రాంతంలోని గోవకరం ప్రాంతంలో ఉన్న ఇరిగేషన్ చెరువులను కూడా మార్పిడి ముఠా కబ్జా చేసి యధేచ్ఛగా ఆక్రమణలుచేసి అనధికార కట్టడాలు నిర్మించినా అధికారులు అడ్డుచెప్పిన దాఖలాలు లేవనే చెప్పాలి. ధవళేశ్వరంలో ఇటీవల ఇరిగేషన్‌కు చెందిన భూమిని కొందరు ఆక్రమించి లేఅవుట్ వేశారంటే పరిస్థితి ఏ స్థాయిలో ఉందో తేటతెల్లమవుతుంది. ప్రభుత్వానికి చెందిన ఇరిగేషన్ భూమిలో కట్టడాలు, లేఅవుట్స్ వెలుస్తుంటే కట్టడి చేయాల్సి పంచాయితీ కార్యదర్శులు, నకిలీ దస్త్రాలతో రిజిస్ట్రేషన్లు చేస్తున్న సబ్‌రిజిస్ట్రార్లు, తమ శాఖకు చెందిన భూములను పరిరక్షించాల్సిన ఇరిగేషన్ అధికారులు కూడా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండటంతో అధికారగణం పైనా పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక ఏజెన్సీ ప్రాంతంలోని గోకవరం ప్రాంతంలో సర్వేనంబరు 290/1లో సుమారు 15ఎకరాలు చెరువును ఆక్రమించి కొందురు నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగించినా అధికారులు పట్టించుకోకుండా నిర్మాణదారులకు మద్దతు పల్కి వారి వద్దనుండి లక్షలాది రూపాయలు మామూళ్ళు వసూళ్లుచేశారనే ఆరోపణలు ఉన్నాయి. ఒకవైపు పంచాయితీలకు చెందిన చెరువులను, ఇరిగేషన్‌కు చెందిన చెరువులను ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ మార్పిడి ముఠా మాత్రం ఇవేవి తమకు వర్తించవనే ధీమా వ్యక్తంచేస్తున్నట్లు తెలుస్తుంది. ఒకవేళ ఎవరైనా కోర్టును ఆశ్రయించినా, లేదా జిల్లా కలెక్టర్ స్థాయి అధికారికి ఫిర్యాదులు చేసినా ఆక్రమణదారులకు ఇబ్బందులు తప్పవని కొందరు అధికారులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే కొంతమంది సమాచార హక్కు చట్టం కార్యకర్తలు ఇరిగేషన్‌కు చెందిన భూములపై సమాచారం తీసుకుని కోర్టుకు వెళ్లే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ధవళేశ్వరం, గోకవరం వంటి ప్రాంతాల్లో స్థలాలు, చెరువులు ఆక్రమించి అక్రమ నిర్మాణాలు చేపడుతుంటే అసలు ప్రభుత్వ స్థలాల్లో రెవెన్యూ అధికారులు ఎలా పొజిషన్ సర్టిఫికెట్లు జారీచేశారనే అంశంపై పలు విమర్శలు తలెత్తుతున్నాయి. అలాగే ప్రభుత్వానికి చెందిన చెరువు గర్భంలో పంచాయితీ కార్యదర్శులు మాత్రం ఎలా అనుమతులు ఇచ్చారో అనే అంశం పైనా పలు ఆరోపణలు వెల్తువెత్తుతు న్నాయి. ఇప్పటికైనా అన్యాక్రాంతమైన ఎంతో విలువైన ఇరిగేషన్ భూములు, స్థలాలు, చెరువులపై ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గోకవరంలోని ఇరిగేషన్ శాఖకు చెందిన సుమారు 15ఎకరాలు చెరువు అన్యాక్రాంతమైన అంశంపై రాజమండ్రిలో గల ఇరిగేషన్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సెంట్రల్ డివిజన్ ఆనంద్‌బాబును వివరణ కోరగా గోకవరం ప్రాంతంలోని 15 ఎకరాలు చెరువు ఇరిగేషన్‌కు చెందిన భూమిగానే ప్రభుత్వ రికార్డుల్లో నమోదయి ఉందని ఇప్పటివరకూ చెరువు కబ్జాకు గురైనట్లు ఎవరూ తమకు ఫిర్యాదు చేయలేని, ఒకవేళ ఫిర్యాదు వస్తే మాత్రం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అయితే ఇదే విషయంపై గోకవరం పంచాయితీ సెక్రటరీ శ్రీనివాస్‌ని వివరణ కోరగా గ్రామంలో ఉన్న 15 ఎకరాల చెరువు ఇరిగేషన్ శాఖకు చెందినదన్న విషయం తమ దృష్టిలో ఉందని, అయితే ఇదే ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన నిర్మాణాలు ఉన్నాయని, అలాగే కొందరు ఇంటి నిర్మాణాలు చేపట్టడం కూడా వాస్తవమేనని, అయితే ఈ భూమి ఇరిగేషన్‌కుచెందిన చెరువుగా తమకు ఎవరూ ఫిర్యాదులు అందిలేదని, ఒకవేళ ఎవరైనా ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇరిగేషన్ శాఖకు చెందిన స్థలాల అన్యాక్రాంతంపై పూర్తివివరాలు ఆధారాలతో వచ్చే కథనంలో....

వరద ప్రభావం బాధిత రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలి

ఏటిగట్లు పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా
నీట మునిగిన పంట పొలాలను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

కోరుకొండ, జూలై 31 (ఆంధ్రపత్రిక): అకాల వర్షాలతో నష్టాలను చవి చూసిన రైతులను అన్ని విధాలుగా ఆదుకోవాలని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు రాజానగరం మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. బుధవారం తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా బలహీన పడిన ఏటిగటులను, బొబ్బిలంక గ్రామ పరిధిలోని నీట మునిగిన పంట పొలాలను సంబంధించిన రైతుల సమక్షంలో పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజానగరం నియోజవర్గం పరిధిలోని సీతానగరం కోరుకొండ మండలాల్లో వేలాది ఎకరాలు నీటి మునిగాయని పేర్కొన్నారు. రైతులు సాగు చేసే సమయంలో వరద నీరు చేరడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రకృతి వైపరీత్యాలు లేకపోతే వర్షాలు పడక పంట ఎండిపోతుందని నానుడి రాష్ట్రంలోనే రైతాంగంలో ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఇదే పరిస్థితి నెలకొందన్నారు. రూ.91 కోట్లు వ్యయంతో బొబ్బిలంక ప్రాంతం వద్ద రివర్స్ పంపింగ్ స్కీము ఏర్పాటుకు సంబంధించి వైఎస్ఆర్పిపి ప్రభుత్వంలో మంజూరు అయిందనిఅందుకు సంబంధించిన టెక్నికల్ శాంక్షన్స్ అలాగే ఈ స్కీమ్ సంబంధించి టెండర్లు కూడా పిలిచామని ఈ స్కిమ్‌కు సంబంధించి పనులు వెంటనే ప్రారంభించాలని కోరారు. గోదావరి పరివాహక ప్రాంతం దాదాపు సీతానగరం మండలంలో 24 కిలోమీటర్లు వరకు ఏటిగట్టు ప్రాంతం ఉందని తొరిగడ్డ కాలవలో నీరు తోడి గోదావరిలో కలపడం వలన వరదలు నివారించవచ్చునని పేర్కొన్నారు. మాజీ ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ఏ కాలంలో నష్టపోయిన రైతులకు ఆ కాలంలోనే నష్టపరిహారం అందించడం జరిగిందని నేడు ఆ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటున్నారు..వరదల వల్ల పంట నష్టపోయిన రైతులకు వెంటనే ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సీతానగరం మండల కన్వీనర్ గంటా శ్రీను, కరుటూరి హరిబాబు ఎంపీపీ గుర్రాల జోష్న, కవల కృష్ణమూర్తి, కంటే వినయ్ తేజ, కొండపల్లి దుర్గారావు, చాటమర్తి దుర్గారావు, బొబ్బిలంక నాయకులు చౌదరి, శ్రీనివాస్, సత్య నారాయణ,షేక్ బాషా సర్పంచ్ మేలిమి రామచంద్రం, ఉప సర్పంచ్ వీరబాబు, ఎంపీటీసీ గోల్తీ చిన్ని, సురేష్ రాజు,మూడు మండలానికి సంబంధించిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ

ప్రత్తిపాడు,జూలై 31 (ఆంధ్రపత్రిక): కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మన కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లోనిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమం లో భాగంగా ప్రత్తిపాడు నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ చేశారు... ఈ సం దర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ విద్యార్థులకు రుచికరమైన ఆహారం మెనూ ప్రకారం ప్రతీ రోజూ పిల్లలకు ఆహారం అం దించాలి అని, అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రముగా ఉండేలా చూడాలి ఈ విషయంలో ఉపాధ్యాయులు బాధ్యతా యుతంగా ప్రవర్తించాలని ఉపాధ్యాయులకు అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు.. కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు హై స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు అనంతరం ఏలేశ్వరం మండలం, లింగంపర్తి గ్రామ హైస్కూల్ లో ఈరోజు నిర్వహించిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కార్యక్రమం లో భాగంగా శాసన సభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా , జనసేన ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ విద్యార్థుల మధ్యాహ్న భోజనం తనిఖీ చేసారు. వంట కాలు మెనూ ప్రకారం జరుగుతున్నాయో లేదో తెలుసు కొన్నారు. శుచికరమైన రుచికరమైన ఆహారం మెనూ ప్రకారం ప్రతీ రోజూ పిల్లలకు ఆహారం అందించాలి అని, అలాగే పాఠశాల పరిసరాల పరిశుభ్రముగా ఉండేలా చూడాలి అని ఉపాధ్యాయులకు ఇతర అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశా రు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో శ్రేణులు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఏపీ ఎంపీఏ పెడన నియోజకవర్గం కన్వీనర్‌గా ఊటుకూరు సుధీర్ కుమార్

పెడన, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్ మీడియా అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ పెడన నియోజకవర్గం కన్వీనర్ గా ఊటుకూరు సుధీర్ కుమార్ ఎంపికయ్యారు. బుధవారం సాయంత్రం యూనియన్ సభ్యులు స్థానిక మున్సిపల్ కార్యాలయం లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్వతంత్ర టీవీ ఛానల్లో పనిచేస్తున్న సుధీరును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సుధీర్ పేరును అసోసియేషన్ కృష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు పుట్టి కృష్ణ ప్రసాద్ ప్రతిపాదించగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎండూరి సుబ్రహ్మణ్యం బలపరిచారు.మిగతా సభ్యులంతా తమ అంగీకారాన్ని తెలిపారు.అలాగే కో కన్వీనర్ గా సంకుల సురేష్ కార్యదర్శిగా తోకల సత్యనారాయణ సంయుక్త కార్యదర్శిగా పృథ్వి కోటయ్య మరో సంయుక్త కార్యదర్శి గా మారుపాక వెంకట్ కోశాధికారిగా గంజాల సురేష్ ఉప కోశాధికారిగా కారుపర్తి వినోద్ ఎంపికయ్యారు. ఎండూరి సుబ్రహ్మణ్యం కటికల ప్రసాద్ అద్దంకి శంకర్ యక్కల బసవ కడపాల నాగ ఈశ్వర్ తాతా విఠల్ కంచర్లపల్లి కృష్ణ ప్రసాద్ తదితరులు సభ్యులుగా ఎంపికయ్యారు.

ఉత్తమ వైద్యులకు కలెక్టర్‌చే నగదు పురస్కారాలు

విశాఖపట్నం, జూలై 31 (ఆంధ్రపత్రిక): జగదాంబ కూడలి దగ్గరలో ఉన్న బిల్ జంక్షన్ హాల్ నందు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి జగదీశ్వరరావు అధ్యక్షతన పట్టణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యుల సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా జిల్లా కలెక్టర్ హరిందర్ ప్రసా ద్, హాజరై వైద్యాధికారుల సమీక్షా సమావేశంలో జులై 11 ప్రప ంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందిం చిన 13 మంది కి మెమెంటో తో పాటు ప్రశంసా పత్రం 2,500 నుండి 8,000 వరకు చెక్కు లను కలెక్టర్ చేతుల మీదుగా అందచేసారు.

అగనంపూడి మొదటి బహుమతి ఉత్తమ గైనకాలజిస్ట్ డా.పి.ఉష , రూ 8 వేలు, రెండవ బహుమతి ఉత్తమ గైనకాలజిస్ట్ కేజీహెచ్ డా.పూర్ణిమ రూ 5 వేలు, మొదటి బహుమతి ఉత్తమ వేసెక్టమి కేజీహెచ్ సర్జన్ డా.ఆనంద్, రూ 7 వేలు, రెండవ బహుమతి ఉత్తమ వేసెక్టమి ఆగనంపూడి సర్జన్ డా.పుష్పలత రూ 5 వేలు,ఎలిజిబిల్ కపుల్ విభాగం లో లక్కీ డిప్ లో శ్రీమతి ఎస్.కె సేహనాజ్ బేగం, రూ 5,000అంతర ఇంజక్షన్ విభాగం లక్కీ డిప్‌లో శ్రీమతి సిహెచ్ యత్రి, విజయనగరం రూ 5,000, వేసెక్టమి విభాగం లక్కీ డిప్ లో జి.కేశవరావు, చింతపల్లి, రూ 5,000, పి.వనిత రూ 2,500

ఉత్తమ మోటివేట్ కౌన్సలర్ శ్రీమతి డీఎన్వీఎస్ మహాలక్ష్మి కి రూ 2,500, అంతర ఇంజక్షన్ ప్రమోటర్ లో భాగంగా ఉత్తమ ఏఎన్ఎం శ్రీమతి సిహెచ్ .నాగలక్ష్మి, రేవిడి సచివాలయం, రేవిడి : రూ 2,500, శ్రీమతి పి.గంగా భవాని, గిడిజాల సచివాలయం, రూ 2,500, అంతర ఇంజక్షన్ ప్రమోటర్ లో భాగంగా ఉత్తమ ఆశా కార్యకర్త శ్రేమతి పి.లక్ష్మి, పాండ్రంకి సచివాలయం, రేవిడి పి హెచ్ సి రూ 2,500, ఉత్తమ ఆశా కార్యకర్త శ్రేమతి పి.వరలక్ష్మి, గంభీరం సచివాలయం, ఆనందపురం, పి హెచ్ సి రూ 2,500 కలెక్టర్ చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. అనంతరం ఆగస్ట్ 1 నుండి జరుగ బోవు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, జిల్లా ప్రోగ్రాం అధికారులతో ఐఇసి గోడపత్రిక ను ఆవిష్కరించారు.

మంత్రి కొలుసు పార్థసారది నేటి షెడ్యూల్

నూజివీడు,జులై 31(ఆంధ్రపత్రిక): రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రివర్యులు కొలుసు పార్థసారధి ఆగష్టు, 1వ తేదీ ఉదయం 5 గంటలకు విజయవాడ నుండి బయలుదేరి, 6 గంటల కు ముసునూరు మండలం కాట్రేని పాడు చేరుకొని, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనంతరం 7.45 ని.లకు కాట్రేనిపాడు నుండి బయలుదేరి 8 గంటలకు గోపవరం చేరుకొని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనంతరం 10 గంటలకు గోపవరం నుండి బయలుదేరి 10. 15 ని.లకు నూజివీడు రూరల్ మండలం అన్నవరం చేరుకుని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తారు. అనంతరం అన్నవరం నుండి 11. 15 ని.లకు బయలుదేరి 11. 30 ని. లకు నూజివీడు లోని మార్కెట్ యార్డ్ చేరుకొని అధికారులతో వివిధ అంశాలపై చర్చిస్తారు.

రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో అంగన్ వాడి కేంద్రానికి సామాగ్రి బహుకరణ

అద్దంకి ,జులై 31(ఆంధ్రపత్రిక): రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ ఆధ్వర్యంలో ఆళహరి వెంకట సుబ్బయ్య జ్ఞాపకార్థం వారి కుమారుడు హరి ప్రసాద్ సౌజన్యముతో ఇందిరానగర్ లోని అంగన్ వాడి కేంద్రమునకు 30 స్టీల్ ప్లేట్లు 30 గ్లాసులు నాలుగు కుర్చీల ను బహుకరించడం జరిగినది.ఈ సందర్భంగా రోటరీ అధ్యక్షులు వీరయ్య మాట్లాడుతూ వారి తండ్రి జ్ఞాపకార్థం అంగన్ వాడి కేంద్రములోని చిన్నారులకు స్టీల్ ప్లేట్లు గ్లాసులు బిస్కట్స్ గర్భిణీ స్త్రీల ఉపయోగార్థం కుర్చీలు బహుకరించడం ఎంతో ప్రశంసనీయ విషయమని హరిప్రసాద్ ని అభినందించారు.వక్తలు మాట్లాడుతూ అంగన్ వాడి కేంద్రానికి ప్రభుత్వం కల్పించే సదుపాయాలతో పాటు దాతలిచ్చే సహకారాన్ని కూడా సద్వినియోగం చేసికొని చిన్నారులను తమ సొంత పిల్లలవలే జాగ్రత్తగా చూసుకోవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మురళీసుధాకరరావు ట్రెజరర్ శ్రీనివాసరావు మురళీ కృష్ణ విద్వాన్ చంద్రమౌళి సంది ఒడ్డి శ్రీనివాసరావు రామకోటేశ్వరావు ఆంజనేయులు శ్రీలక్ష్మి కార్తీక్ అంగన్ వాడి సూపర్వైజర్ లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

స్థాయి సంఘం నామినేషన్లు అన్నీ సక్రమమే

-జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్

విశాఖపట్నం జూలై 31 (ఆంధ్రపత్రిక): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నాయని, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. బుధవారం స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన అభ్యర్థుల నామినేషన్లను అన్నిటినీ పరిశీలించగా అన్ని సక్రమముగా ఉన్నాయని, స్థాయి సంఘం ఎన్నికలకు దాఖలైన 20 మంది అభ్యర్థుల నామినేషన్లు అన్నీ అర్హత పొందాయని పేర్కొన్నారు. ఆగస్టు 3వ తేదీ మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ల ఉపసంహరణ గడువు పూర్తవుతుందని, ఆగస్టు7 వ తేదీన ఎన్నికలు నిర్వహించడం, అదేరోజు ఫలితాలను వెల్లడిం చడం జరుగుతుందని కమీషనరు పేర్కొన్నారు.

మండల యూటీఎఫ్ అధ్యక్షురాలుగా కే డి వి లక్ష్మి

ఆగిరిపల్లి జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆగిరిపల్లి స్థానిక ఏ కె ఎస్ యుటిఎఫ్ భవనంలో జరిగిన నూతన కౌన్సిల్ సమావేశం నందు ఏకగ్రీవంగా మండల యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కే డి వి లక్ష్మి, కే అజరయ్య ఎన్నికైనట్లు ఏలూరు జిల్లా ఉపాధ్యక్షుడు జి వెంకటేశ్వరరావు తెలియజేశారు. యు టి ఎఫ్ స్వర్ణోత్సవాల సందర్భంగా విశ్రాంత ఉపాధ్యాయులైన పి జీవ ఓరత్నం ఎం ప్రభావతి దేవి దం పతులను ఘనంగా సన్మానిం చారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ రవికుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు కష్టించి పనిచేయాలని, ఉద్యమస్ఫూర్తితో పని చేయాలని తెలియ జేశారు ఈ కార్యక్రమంలో షేక్ ముస్తఫా అలీ, జీవీ. రంగమోహన్, బి. అనురాధ, బి. సుభాషి ణి, మరియు విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అద్దంకి మున్సిపల్ సాధారణ సమావేశం

అద్దంకి జులై 31(ఆంధ్రపత్రిక): బుధవారం అద్దంకి మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం కౌన్సిల్ హాల్ నందు ఉదయం 11 గంటలకు మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగినది ఈ కౌన్సిల్ సమావేశంలో ఎజెండాను ప్రవేశపెట్టడం జరిగినది 20 వార్డులు గాను 13 మంది వార్డు కౌన్సిలర్లు మున్సిపాలిటీ వివిధ విభాగాల అధికారులు పాల్గొని అద్దంకి పట్టణ అభివృద్ధికి సంబంధించిన కౌన్సిల్ సమావేశంలో ఎజెండాలోని 36 అంశాల మీద చర్చించినారు ఈ సమయంలో 13వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పట్టణ అభివృద్ధిని మున్సిపల్ పరిధిలోని దీర్ఘకాలిక సమస్యల ను పరిష్కరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు ఎజెండాలోని అభివృద్ధికి సంబంధించిన 36 అంశాల మీద చర్చించి ఆమోదం తెలిపినారని అద్దంకి మున్సిపల్ కమిషనర్ ఎం సత్యనారాయణ తెలియజేశారు ఈ సమావేశంలో వార్డు కౌన్సిలర్లు మున్సిపాల్ వివిధ విభాగాల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

నేడు తంటికొండకు స్పీకర్‌అయ్యన్నపాత్రుడు రాక

రూ 3.75 కోట్లతో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేయనున్న స్పీకర్

శాసనసభ స్పీకర్ ని ఆహ్వానించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





గోకవరం, జూలై 31 (ఆంధ్రపత్రిక) : గోకవరం మండలం తంటికొండ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ స్పీకర్ చింతకా యల అయ్యన్నపాత్రుడు గురువారం శంకుస్థాపన చేయను న్నారు. జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఆహ్వానం మేరకు శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు గోకవరం మండల పర్యటనకు హాజరు కానున్నారు. గోకవరం నుండి తంటికొండ వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులకు, తంటికొండ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కొండపైకి వెళ్లే ఘాట్ రోడ్ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ తో కలిసి స్పీకర్ శంకుస్థాపన చేయనున్నారు. అధ్వానంగా ఉన్న తంటికొండ రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రత్యేక కృషితో మూడు కోట్ల 70 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యాయి.

ఈనిధులతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయనున్నారు. నెహ్రూ ఎమ్మెల్యేగా విజయం సాధించిన తర్వాత ఈ ప్రాంతంలో తొలి అభివృద్ధి కార్యక్రమాన్ని శాసనసభ స్పీకర్ ద్వారా చేతుల మీదుగా నిర్వహించ తలపెట్టారు.

ఈసందర్భంగా గోకవరం మండల ప్రజలు, పార్టీ శ్రేణులు హర్షం వెలిబుచ్చారు. ఈకార్య క్రమాన్ని విజయవంతం చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ (రాము) ఎన్డీఏ పార్టీల నాయకు లను కార్యకర్తలను కోరారు. శాసనసభ స్పీకర్ పర్యటనకు సంబంధించి బుధవారం గోకవరం మండల అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

ప్రతి పాఠశాలల్లో ఎస్ఎంసి ఎలక్షన్ నోటిఫికేషన్‌ను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలి

అద్దంకి జులై 31(ఆంధ్రపత్రిక): ప్రభుత్వం ఆదేశాల మేరకు మండలం లోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్నత ఎయిడెడ్ పాఠశాలల్లో ఎస్ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) విద్యా కమిటీలు సంబంధించిన ఎలక్షన్ నోటిఫికేషన్ ను నో టీస్ బోర్డులో ప్రదర్శించాలని మం డల విద్యా శాఖ అధికారులు గంగా ధర్ రావు సుధాకర్ తెలిపారు వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు ఎస్ఎంసి ఎల క్షన్ కు సంబంధించిన నోటిఫికేషన్ వివరాలను ప్రతి పాఠశాల నందు నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని మధ్యాహ్నం రెండు గంట లకు ఓటర్ల జాబితాను తయారుచేసి నోటీస్ బోర్డు నందు ప్రదర్శిం చాలని పాఠశాల ప్రధానోపాధ్యా యులకు తెలియజేశారు విద్యాశాఖ అధికా రులు ఒక ప్రకటనలో తెలిపారు.

ముసలబంధగోడి రైతు సంఘం అధ్యక్షుడుగా దాడి శివ ఎన్నిక

మునగపాక, జులై 31(ఆంధ్రపత్రిక): మునగపాక వినాయక కల్యాణ మండపంలో బుధవారం ములబందగోడి రైతు సంఘం సర్వ సభ్య సమావేశం జరిగింది. ఏడాది కాలంలో జరిగిన మంచి చెడ్డలపై పెద్దలు, పలువురు సభ్యులు మాట్లాడారు. అనంతరం ఎన్నికలు అధికారి దాడి సూర్యనారాయణ సారథ్యంలో నూతన పాలక వర్గం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడుగా దాడి శివ, కార్యదర్శిగా ఆడారి రాము, కోశాధికారిగా దొడ్డి గంగ సూరి అప్పారావు విజయం సాధించారు. డైరెక్టర్ లుగా బొడ్డేడ రాము, టెక్కలి శ్రీనివాసరావు, సూరిశెట్టి కాశి, దొడ్డి మురళి, యల్లపు శ్రీను, దాడి సాంబ శివ, కొర్ని వెంకట్ నియామకం అయ్యారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు దాడి శ్రీరామూర్తి, బొడ్డేడ రామునాయుడు, దాడి శివ కృష్ణ, దొడ్డి శివ, దొడ్డి రమణ, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పురుగు మందుల ప్రభావంపై పొలంబడి రైతులకు అవగాహన కార్యక్రమం

మునగపాక, జూలై 31, (ఆంధ్రపత్రిక): అరబుపాలెం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి శ్రీమతి సిహెచ్ జోష్ణ కుమారి గారు గ్యాప్ పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. పొలంబడి రైతులందరూ పంటలు వేయడానికి ముందుగా మట్టి మరియు నీటి పరీక్ష చేయించుకోవాలని తద్వారా ఏమైనా లోపాలు ఉంటే ఈ యాజమాన్య చర్యల ద్వారా అధిక దిగుబడులు పొందవచ్చు అని తెలిపారు. నేటి వ్యవసాయంలో అనేక రకాల చీడపీడల నివారణ కొరకు క్రిమిసంహారకాలు పిచికారి చేస్తున్నాం కానీ, తగిన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల పురుగుమందుల ప్రభావం రైతులపై దుష్ప్రభావాన్ని చూపుతున్నాయని క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులకు కారణమవుతున్నాయని కావున రైతులు క్రిమిసంహారకాలు పిచికారి చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని చేతికి గ్లౌజు, ముఖానికి మాస్క్ అదే విధంగా తగిన సమయం అనగా ఉదయం 8 నుంచి 11 లోపు అదే విధంగా సాయంత్రం 3 నుంచి 5 గంటల లోపు గాలి వీచే వైపుగా పిచికారి చేయడం ద్వారా రైతులకు దుష్ప్రభావాలనుంచి కొంతమేర నివారించుకోవచ్చని తెలిపారు.

తర్వాత పొలంబడి రైతుల నారుమడులు సందర్శించి జింక్ సూక్ష్మ దాత పోషక లోపాన్ని గుర్తించి జింక్ లోపల నివారణకు జింక్ సల్ఫేట్ పిచికారి చేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొడ్డేడ శ్రీనివాసరావు, ఏ ఈ ఓ లక్ష్మి , వి ఏ ఏ సత్య రవి రాజ్, పొలంబడి రైతులు బొడ్డేడ సూరప్పారావు ,ఎల్లపు రామసూరి, బి. గంగాధర్ రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి పాఠశాలల్లో ఎస్ఎంసి ఎలక్షన్ నోటిఫికేషన్‌ను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలి ఎంఈఓ



జె.పంగులూరు జులై 31(ఆంధ్రపత్రిక): మండలం లోని ప్రాథమిక ప్రాథమికోన్నత ఉన్న త ఎయిడెడ్ పాఠశాలల్లో ఎస్ ఎంసి (స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ) విద్యా కమి టీలు సంబంధించిన ఎలక్షన్ నోటిఫికేషన్‌ను నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని మండల విద్యా శాఖ అధికారులు నాగ భూషణం గోగుల వీరాంజ నేయులు తెలిపారు వారు మాట్లాడుతూ గురువారం ఉదయం 10 గంటలకు ఎస్ఎంసి ఎలక్షన్‌కు సంబంధించిన నోటిఫికేషన్ వివ రాలను ప్రతి పాఠశాల నందు నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని మధ్యాహ్నం రెండు గంటలకు ఓటర్ల జాబితాను తయారుచేసి నోటీస్ బోర్డు నందు ప్రదర్శించాలని పాఠశాల ప్రధానోపా ధ్యాయులకు తెలియజేశారు విద్యాశాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు.

పదవి విరమణ సందర్భంగా విద్యార్థులకు స్టీల్ కంచాల పంపిణీ

అచ్యుతాపురం, జులై 31(ఆంధ్రపత్రిక): హరిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయుడు పి టి వెంకటేశ్ పదవి విరమణ పూర్తయిన సం దర్భంగా 165 మంది విద్యార్థులకు స్టీల్ కంచాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు శ్రీపాద రవి మరియు తోటి ఉపాధ్యాయులు పదవి విరమణ శుభాకా ంక్షలు తెలియజేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలుగు టీచర్ రమణి వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజల మద్దతు మనకే

(మొదటిపేజీ తరువాయి)

ఉన్నారన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తమకు ప్రజలు మద్దతిచ్చారని, అది అసెంబ్లీ ఎన్నికల్లోనూ కొన సాగేలా నాయకులు మసులుకోవాలని సూచించారు."లోక్‌సభ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను మనం చూశాం.. ప్రజలు మనవైపే ఉన్నారు. రానున్న నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు నాయకులు సమాయత్తం కావాలి. శ్రమించి పనిచేస్తే లోక్‌సభ ఎన్నికల్లో వలే ఫలితాలు రావొచ్చు. కానీ, అతి నమ్మకం పనికిరాదు. లోక్‌సభ ఎన్నికల్లో భాజపా మెజారిటీ కోల్పోయింది. అయినా, మోదీ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుండా ప్రజలను వర్గాలుగా విభజిస్తూ, శత్రుత్వాన్ని వ్యాప్తి చేస్తోంది" అని ఆమె పేర్కొన్నారు.కేంద్ర బడ్జెట్లో రైతులు,యువతను పూర్తిగా విస్మరించారని సోనియా మండిపడ్డారు. కీలకమైన రంగాల్లో పెండింగ్ పనులకు కేటాయింపుల్లో న్యాయం చేయలేదని విమర్శించారు. కావడి యాత్రలో విధించిన నియమాలు ఆర్ఎస్ఎస్ భావ జాలాన్ని స్పష్టంగా తెలియజేస్తు న్నాయని, సుప్రీంకోర్టు సరైన సమయంలో జోక్యం చేసుకుందన్నారు.

కేరళను ముందే హెచ్చరించాం

(మొదటిపేజీ తరువాయి)

ఎన్డీఆర్ఎఫ్ బృందాలను ఆ రాష్ట్రానికి పంపించామన్నారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై కేంద్ర హెూంశాఖ మంత్రి రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు."ప్రకృతి వైపరీత్యాల గురించి ఏడు రోజుల ముందే హెచ్చరికలు చేసే వ్యవస్థ భారత్లో ఉంది. ప్రపంచంలో ఇటువంటి సాంకేతికత ఉన్న నాలుగు దేశాల్లో మనది ఒకటి. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకున్న వెంటనే అప్రమత్తమై ఉంటే ప్రాణ నష్టం తగ్గి ఉండేది. వయనాడ్ విషాదాన్ని ఎదుర్కొనేందుకు కేరళ ప్రభుత్వంతోపాటు అక్కడి ప్రజలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది" అని అమిత్ షా పేర్కొన్నారు.

పూజా ఖేడ్కర్‌పై వేటు

(మొదటిపేజీ తరువాయి)

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆమె ప్రొవిజినల్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేసింది. అంతేగాక, భవిష్యత్తులో మళ్లీ నియామక పరీక్షలు రాయకుండా డిబార్ చేసింది. ఈమేరకు అధికా రులు బుధవారం ఆదేవాలు ఇస్తూ వివరాలు వెల్లడించారు. పుణెలో ట్రైనీ సహాయ కలెక్టర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో పూజా ఖేడ్కర్ పై అధికార దుర్వినియోగంతో పాటు యూపీఎస్సీలో తప్పుడు అఫిడవిట్ పత్రాలు సమర్పించారనే ఆరోపణలు వచ్చిన సంగతి తెలిసిందే. దీంతో ఈ వ్యవహారంపై యూపీఎస్సీ దర్యాప్తు చేపట్టింది. ఈ క్రమంలోనే ఆరోపణలపై వివరణ ఇవ్వాలంటూ ఖేడ్కర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. అయితే, దీనికి ఆమె నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో చర్యలు తీసుకున్నట్లు కమిషన్ పేర్కొంది. జులై 25లోగా నోటీసులకు సమాధానం ఇవ్వాలని ఆదేశించాం. కానీ, ఆమె ఆగస్టు 4 వరకు గడువు కావాలని కోరింది. ఇందుకు తిరస్కరించి.. జులై 30 వరకు అదనపు సమయం కల్పించాం. ఇదే చివరి అవకాశమని.. ఎలాంటి పొడిగింపులు ఉండవని స్పష్టం చేశాం. కానీ, ఆమె గడువులోగా తమ సమాధానాన్ని సమర్పించలేదు. అందువల్ల సివిల్ సర్వీసెస్ ఎగ్జామ్-2022లో ఆమె ప్రొవిజినల్ అభ్యర్థిత్వాన్ని రద్దు చేస్తున్నాం. భవిష్యత్తులో కమిషన్ నిర్వహించే నియామక పరీక్షలు/ఎంపికలకు హాజరుకాకుండా శాశ్వతంగా డిబార్ చేస్తున్నాం అని యూపీఎస్సీ ఓ ప్రకటనలో వెల్లడించింది. యూపీఎస్సీ పరీక్ష నిబంధనల్ని అతిక్రమిస్తూ అవకాశాలు వాడుకొని ఆమె నకిలీ పత్రాలతో పరీక్షను క్లియర్ చేసినట్లు గుర్తించామని గతంలో కమిషన్ పేర్కొంది. తన పేరు, తల్లిదండ్రుల పేర్లు, ఫొటోగ్రాఫ్/సంతకం, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్, చిరునామాకు సంబంధించిన పత్రాలన్నీ మార్చడం ద్వారా మోసపూరిత ప్రయత్నాలకు పాల్పడ్డారని వెల్లడించింది. ఈ క్రమంలోనే ఆమె ప్రొబేషన్‌ను నిలిపివేసి.. ముస్సోరిలోని లాల్‌బహదూర్ శాస్త్రి జాతీయ అకాడమీకి తిరిగి రావాలని ఆదేశించగా ఆమె అక్కడికి వెళ్లలేదు. మరోవైపు, చీటింగ్-ఫోర్జరీ ఆరోపణలకు సంబంధించి ఇప్పటికే ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు. దీంతో ముందస్తు బెయిల్ నిమిత్తం ఆమె ఇటీవల దిల్లీ కోర్టును ఆశ్రయించింది. దీనిపై ఆగస్టు 1వ తేదీన న్యాయస్థానం తీర్పు వెలువరించనుంది.

వయనాడ్ విషాదం..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది.

తప్పుడు రాతలు తగవు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి కొలుసు పార్థ సారథి హెచ్చరించారు. జగన్‌కు దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చించాలని సవాల్ విసిరారు. ఆగస్టు 1న లబ్దిదారుల ఇంటి వద్దే పింఛను అందిస్తామని తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకంపై తప్పుడు రాతలు తగవని హితవు పలికారు. గత ప్రభుత్వం చేతగానితనం వల్లే రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయిందని ఆక్షేపించారు. బిల్లులు చెల్లించకపోవడంతో నాడు చాలా ఆసుపత్రులు ఆరోగ్యశ్రీని నిలిపివేశాయిని గుర్తు చేశారు. పేదలకు వైద్యం అందకుండా చేసిన చేతగాని పాలన జగన్‌ది అని మండిపడ్డారు. కూటమిపై ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటామన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ ఈ రాష్ట్రాభివృద్ధికి, ప్రజారోగ్యానికి కట్టుబడి ఉన్నారని తెలిపారు.

నేడు ఎపిలో పెన్షన్ల పంపిణీ

(మొదటిపేజీ తరువాయి)

అన్ని చోట్లా ప్రజాప్రతినిధులు భాగమయ్యేందుకు సన్నాహాలు చేసుకున్నారు. సీఎం చంద్రబాబు మడకశిర మండలం గుండుమలలో లబ్దిదారులకు ఇంటి దగ్గరే పింఛన్లు అందజేయనున్నారు. మల్బరీ నాట్లు, పట్టు పురుగుల షెడ్లను కూడా పరిశీలిస్తారు. కరియమ్మదేవి ఆలయాన్ని సందర్శించి, గ్రామస్థులతో సీఎం మాట్లాడనున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కోసం ప్రభుత్వం రూ.2,737.41 కోట్లను ఇప్పటికే బ్యాంకుల నుంచి విడుదల చేసి.. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల వేల్ఫేర్ ఆఫీసర్లకు చేర్చింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 64.82 లక్షల మందికి గురువారం ఉదయం 6 గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించాలని సీఎస్ నీరభ్ కుమార్ ఆదే శాలు జారీ చేశారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ఇంటింటికి వెళ్లి 1వ తేదీన 96 శాతం, 2న 100 శాతం పెన్షన్ల పంపిణీని పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వఅద్ధులు, వితంతువులకు రూ.4 వేలు, వికలాంగులకు రూ.6 వేలు అందిస్తున్నారు.

తెలంగాణ గవర్నర్‌గా జిష్ణుదేవ్

(మొదటిపేజీ తరువాయి)

ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార అనంతరం సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినం దించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో విఐపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు.

ఎపిలో ఉత్తమ పారిశ్రామిక విధానం..!

కల్పించలేకపోయారని ఆరోపించారు. గతంలో పెట్టుబడులకు పారిశ్రామక వేత్తలు భయపడే పరిస్థితి ఉండేదని ఆరోపించారు. రాష్ట్రంలోని నాలుగు ప్రాంతాల్లో పారిశ్రామికి క్లస్టర్లు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు సూచించారని వెల్లడించారు. ఫుడ్ ప్రాసెసింగ్, ఇండస్ట్రియల్ పాలసీ, ఎంఎస్ఎంఈ , క్లస్టర్ పాలసీని 45 రోజుల్లో తీసుకురానున్నామని తెలిపారు. ఏపీలో సహజ సిద్ధమైన వనరులున్నాయని, వాటిని వినియోగించుకుని ముందుకు వెళ్తామని వివరించారు. మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపుపై చర్చ జరిగిందన్నారు. ప్రస్తుతం ఓర్వకల్లు, కృష్ణపట్నం, ఏపీ బల్క్‌డ్రగ్ పార్క్, కడప జిల్ల కొప్పర్తిలో క్లస్టర్లున్నాయని తెలిపారు. కొత్తగా కుప్పం, లేపాక్షి, శ్రీకాకుళం జిల్లా మొల్లపేట, ప్రకాశం జిల్లా దోనకొండలో పారిశ్రామిక క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పెట్టుబడిదారులు, పారిశ్రామిక వేత్తలు ఏపీకి క్యూ కడుతున్నారని వెల్లడించారు. సుమారు 75 వేల కోట్ల రూపాయల వ్యయం కాగల బీపీసీఎల్ ఇండస్టీ ఏపీకి రాబోతుందని వివరించారు. అంతకుముందు పరిశ్రమల శాఖపై సీఎం చంద్రబాబునాయుడు సమీక్ష నిర్వహించారు. గత 5 ఏళ్ల కాలంలో పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్ష చేశారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఒప్పందం చేసుకున్న పారిశ్రామిక వేత్తలు వైసీపీ ప్రభుత్వంలో వెనక్కి వెళ్లారని అధికారులు తెలిపారు. ప్రభుత్వం సహకరించకపోవడం, వివిధ కారణాలతో వేధింపులకు పాల్పడడంతో భూ కేటాయింపులు జరిగిన తరువాత కూడా పలు కంపెనీలు వెళ్లిపోయాయన్నారు.ఇండస్టీ కోసం కేటాయించిన భూముల కబ్జాలతో పాటు..అధికార దుర్వినియోగం జరిగిందని అధికారులు అంగీకరించారు. రాష్ట్రం నుంచి విడిచిపోయిన కంపెనీలను తిరిగి రప్పించేందుకు గట్టిగా ప్రయత్నాలు చేయాలని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పారిశ్రామిక వేత్తల్లో తిరిగి నమ్మకాన్ని కల్పించేందుకు స్వయంగా తాను మాట్లాడుతానని సీఎం చంద్రబాబు తెలిపారు. ఆయా జిల్లాల్లో ఉన్న భూముల లభ్యత.. ఏఏ ప్రాంతాలు ఇండస్ట్రియల్ క్లస్టర్స్‌కు అనుకూలం అనే అంశాలపై చర్చ జరిగింది. మంత్రులు టిడి భరత్, శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

జిఎస్టీ వాతలపై గళం విప్పిన గడ్కరీ

న్యూఢిల్లీ,జూలై 31 : జిఎస్టీ వాతలపై ఇంతకాలం విపక్షాలు ప్రస్తావిస్తూ రాగా..తొలిసారిగా అధికార పక్షంలోనూ చర్చ మొదలయ్యింది. ఈ విషయంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ తొలిసారి పెదవి విప్పారు. ఇవేమి వాతలంటూ ఆర్థికమంత్రి దృష్టికి తెచ్చే ప్రయత్నం చేశారు. పేద, మధ్య తరగతి ప్రజలు చెల్లిస్తున్న జీవిత, వైద్య బీమా ప్రీమియంలపై 18 శాతం వస్తు సేవల పన్ను జిఎస్టీని ఉపసంహరించుకోవాలని కోరుతూ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ లేఖ రాశారు. లైఫ్, మెడికల్ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై 18 శాతం జిఎస్‌టిని తగ్గించాలని ఆ లేఖలో కోరారు. ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై పన్ను విధించడం అంటే.. ఒక వ్యక్తి కష్టం, అనారోగ్యం పై పన్ను విధించి నట్లేనని తెలిపారు. అదే విధంగా వైద్య బీమా ప్రీమియం రంగంపై 18 శాతం జిఎస్‌టి తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపే అవకాశం ఉందన్నారు. జీవిత, వైద్య బీమా ప్రీమియంపై జీఎస్టీ చెల్లించడం సీనియర్ సిటిజన్లకు పెద్ద సవాలుతో కూడుకున్నదని తెలిపారు. ఈ అంశంపై పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీమా పరిశ్రమకు సంబంధించిన సమస్యలపై నాగ్‌పూర్ డివిజనల్ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్ తనకు మెమోరాండం సమర్పించిందని లేఖలో పేర్కొన్నారు. కాగా... ఆరోగ్య బీమా ప్రీమియంలపై జీఎస్టీని పునపరిశీలించాలని నిర్మలా సీతారామన్‌కు గతంలో పలు మార్లు అభ్యర్థనలు వచ్చాయి. వ్యక్తిగత ఆరోగ్య పాలసీలపై జీఎస్టీని 18 శాతం నుంచి 5 శాతానికి తగ్గించాలని ఈ ఏడాది జూన్‌లో కాన్ఫెడరేషన్ ఆఫ్ జనరల్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ అసోసియేషన్స్ ఆఫ్ ఇండియా సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. సామాజిక భద్రతకు కొలమానంగా ఈ పాలసీలను కొనుగోలు చేసేలా ప్రజలను ప్రోత్సహించడంలో మీరు చేసే తగ్గింపు సహాయపడుతుందని నాన్-లైఫ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ల సంఘం తెలిపింది. పెరిగిన పన్నుల రీత్యా గత 5 సంవత్సరాలలో ఆరోగ్య బీమా ప్రీమియం దాదాపు రెండింతలు పెరిగిందని.. దీంతో పాలసీలు తీసుకునేవారి సంఖ్య గణనీయంగా పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. రెన్యువల్ చేసుకున్న వారు 65 నుంచి 75 శాతం వరకే ఉంటుందని పేర్కొంది.

హమాస్‌కు ఎదురుదెబ్బ

టెహ్రాన్,జూలై 31 : గత కొన్ని నెలలుగా ఇజ్రాయెల్ తో పోరాటం చేస్తున్న హమాస్ కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆ సంస్థ చీఫ్ ఇస్మాయిల్ హనియా (62) ఇరాన్‌లో హత్యకు గురయ్యాడు. ఈ విషయాన్ని ఇరాన్ ప్రభుత్వ మీడియా సంస్థ ప్రెస్ టీవీ బుధవారం ప్రకటించింది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కోర్‌ను ఉటంకిస్తూ ఈ కథనం ప్రసారం చేసింది. మరోవైపు హమాస్ కూడా ఈ విషయాన్ని ధ్రువీకరించింది. దీనిని ఇజ్రాయెల్ దాడిగా అభివర్ణించింది. టెహ్రాన్‌లోని ఇంటి వద్ద జరిగిన దాడిలో హనియా, ఆయన బాడీగార్డ్ మృతి చెందినట్లు పేర్కొంది. ఆయన ఇరాన్ నూతన అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరై ఇంటికి వచ్చిన తర్వాత దాడి జరిగినట్లు చెబుతున్నారు. ఈ ఘటనపై దర్యాప్తు మొదలైంది. హనియా మరణంపై హమాస్ పొలిటికల్ బ్యూరో సభ్యుడు మూసా అబు మర్జుక్ ఓ ప్రకటన విడుదల చేశాడు. ఇది కుట్రపూరిత చర్య. దీనికి బదులు తప్పదు అంటూ ఇజ్రాయెల్‌పై ప్రతీకార హెచ్చరికలు చేశాడు. ఇజ్రాయెల్ వైమానిక దాడిలోనే తమ చీఫ్ మృతి చెందాడని హమాస్ ఆరోపించింది. అటు ఈ హత్య ఘటనను పాలస్తీనా అధ్యక్షుడు అబ్బాస్ తీవ్రంగా ఖండించారు. హనియా మృతి వార్తల కథ నాలను అమెరికా అధ్యక్ష భవనం వైట్‌హౌస్ తెలుసుకుంది. అయితే, వాటిపై స్పందించేందుకు మాత్రం శ్వేతసౌధం అధికార ప్రతినిధి నిరాకరించారు.

స్వల్పంగా తగ్గిన ధరలు

(మొదటిపేజీ తరువాయి)

మేరకు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ముఖ్యంగా నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ రైస్ ధరల తగ్గింపుపై దృష్టిసారించారు. ఇటీవలే వ్యాపారులతో మంత్రి సమావేశమయ్యారు. బియ్యం, కందిపప్పు ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండేలా చూడాలని కోరారు. బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడవద్దని, సామాన్య జనాల ప్రయోజనాలను దృష్టిలో ఉంచు కోవాలని సూచించారు. నిత్యావసరాల ధరలు ఆకాశాన్ని తాకి సామాన్యులు విలవిల్లాడుతున్న వేళ ప్రభుత్వం ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. నిత్యావసరాలైన బియ్యం, కందిపప్పు, స్టీమ్డ్ బియ్యం ధరలను మరో దఫా తగ్గించాలని నిర్ణయించింది. ఈ మేరకు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక ప్రకటన చేశారు. బహిరంగ మార్కెట్‌లో కందిపప్పు కిలో ధర రూ.160గా ఉండగా దానిని రూ.150కి తగ్గిస్తున్నామని ప్రకటించారు. ఇక బియ్యం ధరను రూ.48 నుంచి రూ.47కి స్వల్పంగా తగ్గిస్తున్నట్టు వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా బుధవారం స్పందించారు. తగ్గించిన ధరలతో రైతు బజార్లలో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నామని, గురువారం నుంచి విక్రయిస్తారని మంత్రి నాదెండ్ల మనోహర్ క్లారిటీ ఇచ్చారు. ఈ మేరకు తగిన ఏర్పాట్లు చేయాలని జాయింట్ కలెక్టర్లను ఆదేశించామని నాదెండ్ల మనోహర్ వివరించారు. రాష్ట్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఈ నెల రోజుల వ్యవధిలో బియ్యం, కంది పప్పు ధరలను రెండుసార్లు తగ్గించి ప్రజలకు అందుబాటులోకి తెచ్చిందని ఆయన ప్రస్తావించారు. ధరల స్థిరీకరణలో భాగంగా ఇటీవల కూడా బియ్యం, కందిపప్పు ధరలను స్వల్పంగా తగ్గించారు. ఈ నెల 11 నుంచి రైతు బజార్లలో కిలో కందిపప్పు ధర బహిరంగ మార్కెట్‌లో రూ.180 ఉండగా రూ.160కి, స్టీమ్డ్ రైస్ కేజీ రూ.55.85 నుంచి రూ.49కి, ముడి బియ్యం కేజీ రూ.52.40 నుంచి రూ.48కి తగ్గించారు.

హౌసింగ్ స్కీమ్స్,ఆర్థిక,అభివృద్ధిపై ప్రణాళికలు

అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): రాజధాని అమరావతిని ప్రపంచంలో నెంబర్ వన్ గా నిర్మించాలనే లక్ష్యంతో సీఎం చంద్రబాబు ముందుకెళున్నారు..దీనికి తగ్గట్లుగా గతంలోనే మాస్టర్ ప్లాన్ లు రూపొందించారు...2019 లో మరోసారి తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఉంటే అమరావతి కి ప్రత్యేక గుర్తింపు వచ్చేదని ప్రభుత్వం చెబుతోంది.అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతి నిర్మాణం వేగవంతం చేయాలని నిర్ణయించింది...తాజాగా రాజధాని నిర్మాణంలో 2019 కు ముందు ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రకారమే ముందుకెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది..అమరావతి నిర్మాణంలో భాగంగా దేశ విదేశాల్లో అభివృద్ధి చెందిన ఆధునిక నగరాల నిర్మాణాల్లో అనుసరించిన విధానాలను గతంలో అధ్యయనం చేసింది ఏపీ ప్రభుత్వం.తాజాగా పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలోని బృందం నవీ ముంబైలో పర్యటించింది.మంత్రి నారాయణతో పాటు సీఆర్డీయే కమిషనర్ కాటంనేని భాస్కర్,అదనపు కమిషనర్లు నవీన్,సూర్య సాయి ప్రవీణ్ చంద్ లు ఈ పర్యటన కు వెళ్లారు.సిడ్కో అధికారులతో మంత్రి బృందం సమావేశమైంది..నవీ ముంబై నిర్మాణంలో మహారాష్ట్ర ప్రభుత్వ సంస్థగా ఉన్న సిటీ అండ్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ముఖ్య భూమిక పోషిస్తుంది...నవీ ముంబై నగర ప్రణాళికలు,అభివృద్ధిలో సిడ్కో పాత్ర చాలా

కీలకమైనది..మంత్రి నారాయణ బృందం నవీ ముంబై లో రోడ్ నెట్ వర్క్ ఇతర అభివృద్ధి ప్రాజెక్టులపై అధ్యయనం చేసింది..సిడ్కో అధికారులతో కలిసి నవీ ముంబై లో మంత్రి నారాయణ బృందం పర్యటించింది.నవీ ముంబై ఎయిర్ పోర్ట్ ప్రభావిత నోటిఫైడ్ ఏరియా లో పర్యటించింది మంత్రి బృందం..అక్కడి హౌసింగ్ స్కీమ్స్,ఆర్థిక ప్రణాళికలు,అభివృద్ధి ప్రణాళికలు గురించి సిడ్కో అధికారులు వివరించారు..నవీ ముంబై అభివృద్ధిపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ఇచ్చారు సిడ్కో అధికారులు.

ఎపిలో డిఎస్పీలు బదిలీలు

(మొదటిపేజీ తరువాయి)

బదిలీ చేసింది. ఈ మేరకు డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. కాగా గత ఐదేళ్లపాటు అరాచకానికి పాల్పడ్డ వైసీపీతో అంటకాగిన పలువురు డీఎస్పీలకు ప్రభుత్వం పోస్టిం గ్‌లు ఇవ్వలేదు. వారందరినీ డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని డీజీపీ ఆదేశించారు. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పడిన కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో సుపరిపాలనపై దృష్టిసారించింది. అందులో భాగంగా అధికారుల స్థానచలనంపై దృష్టిసారించింది. అన్ని శాఖల్లో బదిలీలు చేపడుతున్న ప్రభుత్వం తాజాగా పోలీసు శాఖలో ఏకంగా 96 మంది డీఎస్పీలను బదిలీ చేసింది.కాగా గత వైసీపీ ప్రభుత్వంతో అంటకాగిన పలువురు డీఎస్పీలపై బదిలీ వేటు పడింది. తాడిపత్రి, రాజంపేటలో వైసీపీ కోసం పనిచేసిన డీఎస్పీ చైతన్యను బదిలీ చేశారు. డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించిన అధికారుల జాబితాలో ఆయన పేరుంది. తాడిపత్రిలో జేసీ ప్రభాకర రెడ్డి, ఆయన అనుచరులను డీఎస్పీ చైతన్య తీవ్రంగా వేధించిన విషయం తెలిసిందే. రాజంపేటకు బదిలీ అయినా సరే తాడిపత్రికి వచ్చి జేసీ ప్రభాకర్ రెడ్డి అనుచరులపై దాడి చేశారని చైతన్యపై అభియోగాలు ఉన్నాయి. రాజంపేటలో కూడా వైసీపీ కోసం డీఎస్పీ చైతన్య పని చేశారని, తుళ్లూరు డీఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ బదిలీ అయ్యారు. పోస్టింగ్ ఇవ్వకుండా డీజీపీ కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

మరిన్ని నిధులు ఇవ్వండి

(మొదటిపేజీ తరువాయి)

నీటిపారుదల ప్రాజెక్టుల కోసం మరిన్ని నిధులు కోరామని అన్నారు. కాగా, జాతీయ ఖజానాకు అత్యధిక పన్నులు అందజేసే రెండో మహానగరం బెంగళూరు అని డీకే శివకుమార్ తెలిపారు. అయితే కేంద్ర బ్జడెట్‌లో ఏమీ కేటాయించలేదని విమర్శించారు. అందుకే మౌలిక సదుపాయాలకు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఎగువ తుంగభద్ర ప్రాజెక్టుపై గత బడ్జెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించినప్పటికీ కేంద్రం ఎలాంటి నిధులను విడుదల చేయకపోవడాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. మరోవైపు తమిళనాడుకు నిర్దేశిత నీటి కంటే అదనపు నీటిని జూలైలో విడుదల చేయడంపై ప్రధాని మోదీకి వివరించినట్లు డీకే శివకుమార్ తెలిపారు. మహాదాయి సమస్యపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని కోరినట్లు చెప్పారు. అయితే రెండు రాష్ట్రాలు ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించినట్లు వెల్లడించారు.

వయనాడ్ బాధితులకు భారీగా విరాళాలు

వయనాడ్,జూలై 31 : భారీ వర్షాలు, వరదలతో వయనాడ్ అల్లాడిపోయింది. సహాయక చర్యలు కొనరసాగుతున్నాయి. కొండచరియలు విరిగిపడి ఇప్పటికే 185 మందికిపైగా మరణించగా.. 200 లకుపైగా వ్యక్తుల ఆచూకీ గల్లంతైంది. బాధితుల సంఖ్య వందల్లో ఉండటంతో బాధిత కుటుంబాల ఆర్తనాదాలు మిన్నంటాయి. అయితే బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు దాతలు ముందుకు వస్తున్నారు. ఇప్పటికే తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ వయనాడ్ బాధిత కుటుంబాల కోసం కేరళ సీఎం సహాయనిధికి ప్రభుత్వం తరఫున రూ.5 కోట్లు విరాళంగా ఇచ్చారు. వయనాడ్ విషాదంపై అదానీ గ్రూప్ తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ప్రమాదంలో చనిపోయిన వారి కుటుంబ సభ్యులకు పారిశ్రామికవేత్త గౌతమ్ అదానీ సానుభూతి ప్రకటించారు. అదానీ గ్రూప్ బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తుందని తెలిపారు. తమ కంపెనీ తరఫున రూ.5 కోట్ల సాయాన్ని సహాయనిధికి అందజేస్తున్నట్లు ప్రకటించారు. ఆర్పీ గ్రూప్ రవి పిల్లై, లులు ఛైర్మన్ యూసఫ్ అలీ, కల్యాణ్ జువెలర్స్ ఛైర్మన్ కల్యాణరామన్‌లు కూడా ఒక్కొక్కరు రూ.5కోట్ల విరాళాన్ని సీఎం సహాయనిధికి అందించారు. వయనాడ్ ఘటనపై నటుడు విక్రమ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను ఆదుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ.20 లక్షల విరాళాన్ని ప్రకటించారు. ఇంకోవైపు మలయాళ చిత్ర పరిశ్రమ వయనాడ్ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేసింది. ఆత్మీయులను కోల్పోయిన బాధిత కుటుంబాలు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది. మృతులకు సంతాపంగా కొన్ని రోజుల పాటు సినిమా షూటింగ్‌లు ఇతర కార్యక్రమాలు నిలిపివేస్తున్నట్లు సినిమా బృందాలు ప్రకటించాయి.

ఎపి కేబినేట్ భేటీ వాయిదా

(మొదటిపేజీ తరువాయి)

పింఛన్ల పంపిణీ కార్యక్రమం ఉండడంతో సమావేశాన్ని వాయిదా వేసుకున్నారు. పింఛన్ల పంపిణీని పండుగ వాతావరణంలో అన్ని నియోజకవర్గాలు, గ్రామాల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో నిర్వహించాలని గతంలో ప్రభుత్వం నిర్ణయిం చింది. దీంట్లో భాగంగా మంత్రులు కూడా పంపి ణీలో పాల్గొననున్న దృష్ట్యా ఈ మంత్రి వర్గ సమావేశాన్ని వారం చివరల్లో నిర్వహించనున్నారు.గత ఎన్నికల్లో ప్రజలకు కూటమి ఇచ్చిన హామీ లను నెరవేర్చడంలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, ఇళ్ల పంపిణీ తదితర హామీలపై మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ఆయా శాఖల ఉన్నతాధికారులు సమావేశంలో చర్చించాల్సిన అంశాలను, ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖకు అందజేయాలని ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ముఖ్యకార్యదర్శులు, కార్యదర్శులకు ఏపీ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ ఆదేశాలు జారీ చేశారు.

నేరుగా ఇసుకు తరలించేలా చర్యలు

ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నాం
ప్రజలపై భారం పడకుండా చూడండి
అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలు

అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఉచిత ఇసుక విధానానికి కట్టుబడి ఉన్నామని, వినియోగదారులకు భారం కాకుండా చూడాలని అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశాలిచ్చారు. రీచ్ నుంచి నేరుగా అవసరం ఉన్నవారికి ఇసుక తీసుకు వెళ్లగలిగే భారం ఉండబోదని సీఎం వ్యాఖ్యానించారు. మైనింగ్ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఐదేళ్లలో మైనింగ్ శాఖ కార్యకలాపాలు, ఆదాయ వ్యవహారాలపై సమీక్షించారు. మైనింగ్ శాఖ ఆదాయం 2014-19 మధ్య 24 శాతం వృద్ధి సాధిస్తే.. 2019-24 మధ్య 7 శాతం మాత్రమే ఉందని అధికారులు నిర్ధారించారు. ఐదేళ్లలో ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీతో ఒప్పందాలు, తద్వారా జరిగిన అక్రమాలు, ప్రభుత్వానికి జరిగిన నష్టంపై సమీక్షలో ప్రధానంగా చర్చ జరిగింది. ఇసుక తవ్వకాల్లో ప్రైవేటు ఏజెన్సీల ప్రభుత్వానికి రూ.1,025 కోట్లు చెల్లించలేదని అధికారులు తేల్చారు. దీనిపై కేసులు నమోదు చేశామని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. మైనింగ్ శాఖలో అస్తవ్యస్త విధానాల వల్ల తలెత్తిన సమస్యలపై సీఎం అధికారుల నుంచి వివరాలు తీసుకున్నారు. ఉచిత ఇసుక విధానం అమలు, వివిధ ప్రాంతాల్లో ఇసుక లభ్యత, ధరలపై సమీక్ష నిర్వహించారు. రవాణా ఖర్చుల కారణంగా కొన్ని చోట్ల అనుకున్నంత తక్కువ మొత్తానికి ఇసుక దొరకని అంశంపైనా చర్చ జరిగింది. తవ్వకం, రవాణా ఖర్చులు భారం కాకుండా కొత్తగా ఏయే విధానాలు అవలంబించే అవకాశం ఉందన్న అంశంపై కూడా సమీక్షలో చర్చించారు.

అత్యవసర విమాన లాండింగ్ సౌకర్యాల ఏర్పాటుపై పార్లమెంటులో

మాగుంట ప్రశ్న

ఒంగోలు, జూలై 31 (ఆంధ్రపత్రిక): దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రకృతి వైపరీత్యాలు మరియు కార్యాచరణ ఆకస్మిక పరిస్థితులు సంభవించినప్పుడు హైవేలపై విమానాలు అత్యవసరంగా దిగుటకు గత 5 సంవత్సరాలలో చేపట్టిన ప్రాజెక్టుల సంఖ్య, ప్రస్తుత స్థితి మరియు పెండింగులో గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులురెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర రోడ్డు రవాణా మరియు హైవేస్ శాఖ మంత్రి, నితిన్ జైరాం గడ్కరి సమాధానమిస్తూ-గత 5 సంవత్సరాలలో దేశంలో అత్యవసరంగా హైవేలపై విమానాలు దిగుటకు మొత్తం 11 ప్రాజెక్టులు చేపట్టబడ్డాయని, అందులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాలో శింగరాయకొండ దగ్గర ప్రాజెక్టు సంబంధించి ప్రధాన సివిల్ పనులన్నీ పూర్తి కాగా, బాపట్ల జిల్లాలో రేణింగవరం దగ్గర ప్రాజెక్టు పనులు మొత్తం 2021 నవంబర్ నెలలో పూర్తయినాయని తెలిపారు. అస్సాం రాష్ట్రంలో దిబ్రూఘర్ జిల్లాలోని ప్రాజెక్టు, గుజరాత్ రాష్ట్రంలో దేవ్ భూమి ద్వారక జిల్లాలోని ప్రాజెక్టు మరియు జమ్మూ-కాశ్మీర్ రాష్ట్రంలో అనంతనాగ్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు జరుగుచుండగా, రాజస్థాన్ రాష్ట్రంలో సంచోరే జిల్లాలోని ప్రాజెక్టు మరియు వెస్ట్ బెంగాల్ రాష్ట్రంలో మెదినీపూర్ జిల్లాలోని ప్రాజెక్టు పనులు పూర్తికాబడ్డాయని తెలిపారు. అస్సాం రాష్ట్రంలో నాగాన్ మరియు బక్షా జిల్లాలలో మరియు రాజస్థాన్ రాష్ట్రంలో ఫలోడి మరియు బార్మేర్ జిల్లాలలో ప్రతిపాదించిన మొత్తం 4 ప్రాజెక్టుల రిపోర్టులు తయారుచేయబడుచున్నవని, సాధ్యత రిపోర్టులు వచ్చిన వెంటనే పనులు చేపట్టబడునని కేంద్ర మంత్రి తెలియజేశారు.

సంజయ్, పొన్నవోలుకు హైకోర్టు నోటీసులు

అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, మాజీ అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి ఏపీ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దర్యాప్తులో ఉన్న స్కిల్ కేసుకు సంబంధించి సంజయ్, పొన్నవోలు మీడియా సమావేశం పెట్టడంపై ఏపీ యునైటెడ్ ఫోరం ఫర్ యునైటెడ్ క్యాంపెయిన్ అధ్యక్షుడు సత్యనారాయణ హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు చేశారు. మీడియా సమావేశం పెట్టి ప్రజాధనం దుర్వినియోగం చేశారని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిల్‌ను పరిశీలించిన ప్రధాన న్యాయమూర్తి సారథ్యంలోని ధర్మాసనం సీఐడీ మాజీ చీఫ్ సంజయ్, పొన్నవోలుకు నోటీసులు జారీ చేసింది. కౌంటరు దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణ సెప్టెంబరు 9కి వాయిదా పడింది.

సహకార వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం

సహకార సంఘాల్లో అవినీతిని కక్కిస్తాం: మంత్రి అచ్చెన్నాయుడు

అమరావతి, జూలై 31 (ఆంధ్రపత్రిక): గత వైకాపా పాలనలో సహకార సంఘాల్లో అక్రమాలు చేసి మెక్కినదంతా కక్కిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు అన్నారు. అవినీతి సొమ్మును రికవరీ చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో సహకార వ్యవస్థను ప్రక్షాళన చేస్తామన్నారు. ఒక్కరోజులో రైతుకు రుణం వచ్చేలా సహకార సంఘాలను అభివృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. సహకార సంఘాల ద్వారా రూ.38.7వేల కోట్ల మంజూరుకు ప్రణాళిక వేస్తున్నామని.. సహకార సంఘాలను పూర్తిగా ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ప్రతి జిల్లాలో ఆప్కాబ్, డీసీసీబీ బ్రాంచ్‌ల ద్వారా రైతులకు సేవలందిస్తామని మంత్రి తెలిపారు.

పిన్నెల్లికి బెయిల్ నిరాకరణ

గుంటూరు,జూలై 31 (ఆంధ్రపత్రిక): వైకాపా మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి జిల్లా కోర్టులో మరోసారి చుక్కెదురైంది. గుంటూరు జిల్లాకోర్టు పిన్నెల్లికి బెయిల్ నిరాకరించింది. పాల్వాయి గేటులో తెదేపా ఏజెంట్పై దాడి, కారంపూడి సీఐపై దాడి కేసులో అభియోగాలు ఎదుర్కొంటున్న పిన్నెల్లి నెల్లూరు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ రెండు కేసుల్లోనూ బెయిల్ ఇవ్వాలని గుంటూరు జిల్లా న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేయగా.. బెయిల్ నిరాకరిస్తూ న్యాయమూర్తి బుధవారం ఆదేశాలు జారీ చేశారు.

8 గేట్ల ద్వారా దిగువకు నీటి విడుదల

శ్రీశైలం, జూలై 31 (ఆంధ్రపత్రిక): శ్రీశైలం జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం తగ్గుముఖం పట్టడంతో ప్రస్తుతం 8 గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల, సుంకేసుల జలాశయాల నుంచి 2,91,003 క్యూసెక్కుల వరద నీరు శ్రీశైలం జలాశయానికి వస్తోంది. శ్రీశైలం 8 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 2,22,768 క్యూసెక్కులు, శ్రీశైలం కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్తు ఉత్పత్తి చేస్తూ 60,232 క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నీటి మట్టం బుధవారం మధ్యాహ్నం సమయానికి 884.50 అడుగులు, నీటి నిల్వ 212.9198 టీఎంసీలుగా నమోదైంది. జలాశయం నుంచి విడుదల అవుతున్న నీటి ప్రవాహాలను సందర్శకులు, యాత్రికులు తిలకించి తమ చరవాణిల ద్వారా చిత్రీకరిస్తున్నారు. దీంతో జలాశయం రహదారులు వాహనాలతో రద్దీగా మారాయి.

ఆరోగ్యశ్రీని నిలిపివేసే ఆలోచన ఉందా?

పిసిసి చీఫ్ షర్మిలపై పెమ్మసాని ఆగ్రహం

న్యూఢిల్లీ, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ మధ్య ట్విట్టర్ వార్ నడుస్తోంది. ఆయుష్మాన్ పథకమే ఇక అమలు చేయాలని అనుకుంటున్నారా? కూటమి ప్రభుత్వానికి ఆరోగ్యశ్రీని నిలిపివేసే ఆలోచన ఉందా? అందుకే పెండింగ్ బకాయిలు చెల్లించేందుకు ఎందుకంత జాప్యం చేస్తున్నారని వైఎస్ షర్మిల నిలదీయడంపై పెమ్మసాని మండిపడ్డారు. ఏపీ ప్రజలను షర్మిల దారి మళ్లించేందుకు చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తున్నట్లు తెలిపారు. ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకం ఆరోగ్యశ్రీకి ప్రత్యామ్నాయం కాదని పెమ్మసాని వెల్లడించారు. ఇది ఆరోగ్యశ్రీకి ప్రత్యామ్నాయం కాదని ప్రజలకు వైద్య సేవలను విస్తరించేందుకు తీసుకొచ్చిన పథకమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ రాజకీయపూరిత కుట్రలకు బలికావద్దని ఏపీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కేంద్రమంత్రి పెమ్మసాని ట్వీట్‌పై షర్మిల సీరియస్ అయ్యింది. తాను ప్రజలను పక్కదారి పట్టించడానికి మాట్లాడి ఉంటే మిమ్మల్ని సమాధానం ఎందుకు అడుగుతానని ప్రశ్నించింది. మీ పత్రికా సమావేశంలో ప్రజలకు అనుమానాలు తలెత్తాయని.. అవి తమ దృష్టికి రావడంతో తాను స్పందించి ప్రజలకు స్పష్టత ఇవ్వమని అడగడం జరిగిందని షర్మిల తెలిపారు. రాష్ట్రంలోని అధికార పార్టీకి చెందిన నేతగా.. 'ఆరోగ్యశ్రీకి డబ్బులు లేవు.. ఆస్పత్రులకు బిల్లులు రావడం లేదు. 'పేషెంట్లకు వైద్యం అందడం లేదు. అందుకే ప్రతి ఒక్కరూ ఆయుష్మాన్ కార్డులు తీసుకోండి.' అని మీరే ఆరోగ్యశ్రీ పథకం కొనసాగింపుపై అనుమానాలు కలిగించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని నడిపే వాళ్లే బాధ్యతారాహిత్యమైన కామెంట్స్ చేయొద్దా అని వైఎస్ షర్మిల ప్రశ్నించారు. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నామని మండిపడ్డారు. రాష్ట్రంలో కూటమి సర్కార్ ఆరోగ్యశ్రీని.. అనారోగ్యశ్రీ చేయకుండా పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని ఆటంకాలు రాకుండా కొనసాగించాలని అన్నారు. ఎన్నికలకు ముందు ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల హెల్త్ ఇన్సూరెన్స్ అందిస్తామని ఎన్డీయే కూటమి ఎన్నికల హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. ఇది ఎప్పటిలోగా అమలు చేస్తారో కూడా ప్రజలకు వివరించాలని అడిగారు.

ఆగస్టు మొదటి వారంలో వర్షాలు

విశాఖపట్నం,జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆగస్టు మొదటివారంలో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని విశాఖపట్నం వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. బలమైన ఈదురు గాలులు ఉత్తర చత్తీస్ గడ్ పై ఉపరితల ఆవర్తనం 7.6 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉంది. ఏపీలో పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. యానాం, ఉత్తర కోస్తా జిల్లాల్లో మూడు రోజులపాటు తేలికపాటి జల్లులు పడతాయని, గంటలకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని చెప్పారు.

నేటి నుంచి ప్రజలకు అందుబాటులోకి...



అమరావతి,జూలై 31 (ఆంధ్రపత్రిక): జనసేన ఎంపీలు, ఎమ్మెల్యేలు ఆగస్టు ఒకటో తేదీ నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఉండి ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు స్వీకరిస్తారని జనసేన కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి నెల కనీసం రెండు రోజుల పాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండాలని డిప్యూటీ సీఎం, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే. ఈ మేరకు పార్టీ ప్రజాప్రతినిధులు కేంద్ర కార్యాలయంలో ఉండే షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. ఒక్కో ప్రజాప్రతినిధి రెండ్రోజులపాటు కేంద్ర కార్యాలయంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉంటారు.

ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్నకారు

రైతులకు ఊతం

జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు, పూల తోటల పెంపకం...
జిల్లా కలెక్టర్ డా.జి.సృజన

విజయవాడ, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఉపాధి హామీ ఊతంతో చిన్న సన్నకార రైతులకు నూరు శాతం సబ్సిడీ క్రింద ఉద్యాన పంటలను చేపట్టి ఆర్థిక పరిపుష్టి కల్పిస్తున్నామని జిల్లాలో 1760 ఎకరాలలో పండ్లు, పూలతోటల పెంపకాన్ని చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో మైలవరం మండలం కొత్త మంగాపురంలో చేపట్టిన మల్లెతోటలను బుధవారం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన సందర్శించి రైతులతో ముఖాముఖి చర్చించారు. ఈ సందర్భంగా కొత్త మంగాపురం మల్లెతోట రైతు కుప్పాల్ల ముత్తయ్య నుండి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తాను బలహీన వర్గానికి చెందిన రైతునని జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా ఒకటిన్నర ఎకరాలలో మల్లెతోట సాగును ప్రారంభించినట్లు తెలిపారు. మల్లె తోట పెంపకానికి గుంతలు తీయడం, మొక్కల కొనుగోలు, మొక్కలు నాటడం, పాదులు తీయడం, నీరు పోయడం, ఎరువులు వేయడం దుక్కి దున్నడానికి అవసరమయ్యే పూర్తి ఖర్చులను ఉపాధి హామీ పథకం ద్వారా పొందడం ఎంతో సంతోషదాయకంగా ఉందన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ సృజన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 1760 ఎకరాలలో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్లు, పూల తోటల సాగును చేపట్టేలా రైతులను ప్రోత్సహించడం జరిగిందన్నారు. 40 ఎకరాలలో రైతులు మల్లె, గులాబి తోటల పెంపకాన్ని చేపట్టారని, మిగిలిన 1720 ఎకరాలలో మామిడి, జామ, నిమ్మ, సపోట, నారింజ, సీతాఫలం, డ్రాగన్ ఫ్రూట్, జీడిమామిడి దానిమ్మ, రేగు, ఆపిల్‌బేర్, మునగ, పామాయిల్ వంటి పండ్ల జాతి మొక్కల పెంపకాన్ని చేపట్టడం జరిగిందన్నారు. రైతులు వారికి అవసరమైన నాణ్యత గల పూలు, పండ్ల మొక్కలు, ఎరువులను నేరుగా కొనుగోలు చేసుకునేందుకు ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చెల్లించడం జరుగుతుందన్నారు. మొక్కలు నాటడానికి గుంతలు తీయడం, మొక్కలు నాటడంతో పాటు మూడు సంవత్సరాల పాటు మొక్కల పెంపకం నిర్వహణకు అంతర పంటలు చేపట్టేందుకు అయ్యే పనులను జాతీయ ఉపాధి హామీ పని దినాలలో కేటాయించడం జరుగుతుందన్నారు. చిన్న సన్నకారు రైతులకు పండ్లు, పూల తోటల పెంపకం ఆర్థికంగా ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని పండ్లు పూల సాగును చేసేందుకు ముందుకు వచ్చే రైతులకు ఉపాధి హామీ ద్వారా సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ డా.సృజన తెలిపారు.

ఏపీకి కొత్త రైల్వే లైన్

విజయవాడ, జూలై 31 (ఆంధ్రపత్రిక): ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు సారథ్యంలో ఎన్డీయే ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ప్రధానంగా రైల్వేకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం వరాలజల్లు కురిపిస్తోంది. గతంలోనే ఉన్న గుంటూరు-బీబీనగర్ డబ్లింగ్ ప్రాజెక్టు పనులు ప్రారంభమవగా, రాజధాని అమరావతికి కొత్తగా నిర్మించే అమరావతి-ఎర్రుపాలెం రైల్వే లైనులో కదలిక వచ్చింది. దీనికి సంబంధించిన పనులు వర్యవేక్షించేందుకు అధికారులను కూడా నియమించారు. తర్వాత రేణిగుంట నుంచి సీఆర్ఎస్ నగర్ మధ్య కొత్త రైల్వే లైను నిర్మించడానికి కేంద్రం పచ్చజెండా ఊపింది. తిరుపతి-రేణిగుంట రద్దీని తగ్గించేందుకు తిరుపతికి సమీపంలోని రేణిగుంట అతి పెద్ద రైల్వే జంక్షన్. రోజురోజుకు రైళ్ల రాకపోకలు తీవ్రంగా పెరుగుతుండటంతో విపరీతమైన రద్దీ నెలకొంది. ప్రస్తుతం ఉన్న రెండు లైన్లు కూడా సరిపోవడంలేదు. అలాగే రైళ్లకు ఏవైనా మరమ్మతులు చేయాలంటే వీటిని సీఆర్ఎస్‌కు తీసుకువెళ్లడానికి కూడా కుదరనంత రద్దీ ఉండటంతో కొత్త రైల్వే లైను నిర్మించాలని అధికారులు భావించారు. రేణిగుంట సమీపంలోని సీబీడీ కాలనీ దగ్గర గూడ్స్ షెడ్డు ఏర్పాటు చేయనుండటంతో ఈ పనులకు కేంద్రం రూ.25 కోట్లు విడుదల చేసింది. ఈ పనులు పూర్తయితే రైళ్ల రాకపోకలకు ఎటువంటి ఇబ్బంది తలెత్తదు. విజయవాడ నుంచి గూడూరు మధ్య మూడోలైను నిర్మాణ పనులు జరుగుతున్నాయి. దీంతో ఆరు రోజులపాటు విశాఖపట్నం నుంచి కడప మధ్య నడుస్తున్న తిరుమల ఎక్స్‌ప్రెస్‌ను ఆగస్టు ఐదో తేదీ నుంచి పదో తేదీ వరకు, కడప నుంచి విశాఖపట్నం మధ్య నడుస్తున్న తిరుమల రైలును ఆగస్టు ఆరో తేదీ నుంచి 11వ తేదీ వరకు రద్దు చేశారు. వీటితోపాటు విశాఖ-న్యూఢిల్లీ ఏపీ ఎక్స్‌ప్రెస్, విశాఖ-హైదరాబాద్ గోదావరి ఎక్స్‌ప్రెస్ రైళ్లు విజయవాడ, ఏలూరు, తాడేపల్లిగూడెం స్టేషన్లలో ఆగవని అధికారులు ప్రకటించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH behalf of Nageswara Rao Estates Private Limited, Printed at jagati publication Limited. Sakshi Press, Survey No 86/10, Madhurawada village, MCV Limits, Visakhapatnam - 530041, (AP), Published at D.No50-39-5/A, NORTH EXTENSION LAYOUT, NEAR STATE BANK OF HYDERABAD, SEETAMMADHARA, VISAKHAPATNAM-530013 Editor:KANCHARLA RAMAIAH.Excutive editor V.VIJAYALAKSHMI. RNI NO.10721/65 CELL 9849998069, Email:andhrapatrikadaily@gmail.com